# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 బుధవారం 05 ఫిబ్రవరి 2025

Digital Edition






# తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై స్పందించిన టిపిసిసి చీఫ్

ప్రజా గొంతుక డెస్క్ శాసనమండలిలో ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ..అసెంబ్లీకి హాజరుకాని కేసీఆర్‌కు ప్రతిపక్ష హోదా ఎందుకని ప్రశ్నించారు. బీసీ కులగణన సర్వే చారిత్రాత్మకం అని అన్నారు. బీసీ కులగణనతో రాహుల్ గాంధీ ఆశయం నెరవేరిందని తెలిపారు. దేశంలో ఫస్ట్ టైం కులగణనను తెలంగాణ ప్రభుత్వం చేపట్టి పూర్తి చేసిందని ప్రకటించారు. తెలంగాణ చరిత్రలో కుల గణన సర్వే సరికొత్త అధ్యాయమని అన్నారు.ఇక బీసీ కులగణనపై తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలను పార్టీ పరిశీలిస్తుందని అన్నారు. తీన్మార్ మల్లన్న పరిధి దాటి మాట్లాడితే తప్పకుండా క్రమశిక్షణ చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# దేశంలో ఏ రాష్ట్రంలోఅన్న కులగణన చేపట్టారా...



ప్రజా గొంతుక డెస్క్ ఆరోపణలపై సీఎం రేవంత్ రెడ్డితో పాటు కేబినెట్ సబ్ కమిటీ చైర్మన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెంటనే స్పందించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మొదట.. దేశంలో ఏ రాష్ట్రం కులగణన చేపట్టిందో చెప్పాలి ప్రశ్నించారు. అలాగే కులగణన పై విపక్షాలు సభను తప్పుదోవ పట్టించాయని, సర్వే ప్రక్రియపై మరోసారి ప్రెజెంటేషన్ ఇస్తామని ఆయన చెప్పుకొచ్చాడు. ఈ కులగణన లో లక్ష 3వేల మంది ప్రభుత్వ సిబ్బందితో సర్వే చేయించామని, పొరపాట్లు జరగకుండా జాగ్రత్తగా సర్వే చేపట్టామని తెలిపారు. కానీ పలు వర్గాల జనాభా తగ్గినట్టు అపోహలు కల్పిస్తున్నారని, శాస్త్రీయంగా సర్వే చేసి జనాభా లెక్కలు వెల్లడించామని, ఆ లెక్కలు తప్పు అని ఆరోపించడం సరికాదని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. బీజేపీ ఈ రకమైన సర్వే ఎందుకు చేయలేదని ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు.

# సత్యవతి రాథోడ్, వివేకానంద్‌కు కేసీఆర్ కీలక పదవులు


ప్రజా గొంతుక డెస్క్ ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, కెపీ వివేకానంద గౌడ్ కు కీలక పదవులు ఇచ్చారు బీఆర్ఎస్ పార్టీ చీఫ్, మాజీ సీఎం కేసీఆర్. శాసనమండలిలో బిఆర్ఎస్ పార్టీ విప్ గా మాజీ మంత్రి ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్..ను నియామకం చేశారు కేసీఆర్.శాసన సభలో పార్టీ విప్ గా కెపీ వివేకానంద గౌడ్ ను నిర్ణయించారు బిఆర్ఎస్ అధినేత కేసీఆర్.ఇక అధినేత నిర్ణయాన్ని కేటిఆర్ ఆధ్వర్యంలో స్పీకర్ కు తెలియ చేశారు





## కొత్త రేషన్ కార్డుదారులకు గుడ్ న్యూస్

ప్రజా గొంతుక డెస్క్ కొత్తగా రేషన్ కార్డు పొందిన వారికి గుడ్ న్యూస్. ఈ నెల నుంచే బియ్యం పంపిణీకి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. తాజాగా కొత్త రేషన్ కార్డు దారులకు ఈ నెలలోనే బియ్యం పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో ఈ మేరకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.





# ఎస్సీ వర్గీకరణపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన..

ప్రజా గొంతుక డెస్క్ ఎస్సీ వర్గీకరణపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కీలక ప్రకటన చేశారు. ఎస్సీ వర్గీకరణ కమిషన్ సారాంశంపై సీఎం ఈ ప్రకటన చేశారు.మూడు గ్రూపులుగా ఎస్సీలను వర్గీకరించాలని కమిషన్‌కు రెఫర్ చేసినట్లు పేర్కొన్నారు. ఎస్సీల్లో మొత్తం 59 ఉపకులాలను వర్గీకరణ కమిషన్ గుర్తించిందని చెప్పారు. ఎస్సీ కులాలను గ్రూప్ -1, 2, 3గా వర్గీకరించాలని సిఫారసు చేసినట్లు పేర్కొన్నారు. గ్రూప్-1లోని 15 ఉపకులాలను ఒకశాతం రిజర్వేషన్‌కు సిఫారసు చేసిందన్నారు.గ్రూప్-1లోని 15 ఉపకులాల జనాభా 3.288శాతంగా ఉండగా.. గ్రూప్-2లోని 18 ఎస్సీ ఉప కులాలకు తొమ్మిది శాతం రిజర్వేషన్ల కోసం సిఫారసు చేశామన్నారు. గ్రూప్-2లోని 18 ఎస్సీ ఉప కులాల జనాభా 62.748 శాతంగా ఉన్నారని.. గ్రూప్-3లోని ఎస్సీ ఉపకులాలకు 5శాతం రిజర్వేషన్లకు సిఫారసు చేసినట్లు చెప్పారు. ఈ గ్రూప్-3లోని 26 ఉప కులాల జనాభా 33.963శాతంగా ఉన్నట్లు సీఎం వివరించారు. అంతకు ముందు ఇక ఎస్సీ వర్గీకరణకు శాసనమండలి ఆమోదం తెలిపింది. వర్గీకరణకు ఆమోదం అనంతరం శాసనమండలి నిరవధికంగా వాయిదా పడింది.




## ఒక్కరోజులో సమగ్ర కుటుంబ సర్వే చేశాం


ప్రజా గొంతుక డెస్క్ బీఆర్ఎస్ హయాంలో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేపై సీఎం రేవంత్ రెడ్డిచేసిన వ్యాఖ్యలకు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కౌంటర్ ఇచ్చారు.సమగ్ర కుటుంబ సర్వే చేసింది అధికారులే అని చెప్పారు. అప్పుడున్న అధికారులే ఇప్పుడు కూడా సర్వే చేశారని అన్నారు. తాము చేసిన సర్వేలో 3 కోట్ల 68 లక్షల మంది పాల్గొన్నారని తెలిపారు. ఒక్కరోజులో సమగ్రంగా సర్వే చేశామని వెల్లడించారు. సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం బీసీల సంఖ్య 51 శాతంగా ఉందని అన్నారు. సమగ్ర కుటుంబ సర్వేలో ముస్లింలను కలుపుకుని బీసీలు 61 శాతం అని కేటీఆర్ స్పష్టం చేశారు.



# రతన్ టాటా ఫ్రెండ్ కు కీలక బాధ్యతలు

ప్రజా గొంతుక డెస్క్ రతన్ టాటా' మిత్రుడిగా గుర్తింపు తెచ్చుకున్న 'శంతను నాయుడు' కు టాటా మోటార్స్‌లో కీలక బాధ్యతలు అప్పగించారు.ఈయన కంపెనీలో జనరల్ మేనేజర్, స్ట్రాటజిక్ ఇనిషియేటివ్స్ హెడ్‌గా నియమితులయ్యారు. ఈ విషయాన్ని తానె స్వయంగా తన లింక్డ్ఇన్‌లో వెల్లడించారు."టాటా మోటార్స్‌లో స్ట్రాటజిక్ ఇనిషియేటివ్స్ హెడ్ ,జనరల్ మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్నందుకు నాకు సంతోషంగా ఉంది. నా తండ్రి తన తెల్లటి చొక్కా, నేవీ ప్యాంటుతో టాటా మోటార్స్ ప్లాంట్ నుంచి ఇంటికి నడిచి వచ్చేవారు. ఆయన కోసం నేను కిటికీలో చూస్తూ ఉండేవాడిని. ఆ సంఘటన నాకు ఇంకా గుర్తుంది" అని శంతను నాయుడు తన లింక్డ్ఇన్‌లో రాశారు.





# ఏపి అసెంబ్లీలో కమిటీలకు చైర్మన్ల నియామకం

ప్రజా గొంతుక డెస్క్ అసెంబ్లీ కమిటీలకు చైర్మన్లను స్పీకర్ అయ్యన్నపాత్రుడు నియమించారు. అసెంబ్లీ కమిటీలకు చైర్మన్లను అధికారికంగా ప్రకటిస్తూ స్పీకర్ నోటిఫికేషన్ జారీ చేశారు.పీఏసీ, పీయూసీ, అంచనాల కమిటీల చైర్మన్లను నియమిస్తూ నోటిఫికేషన్ విడుదల చేశారు. ప్రభుత్వ లెక్కల సమితి(పీఏసీ) చైర్మన్ గా భీమవరం ఎమ్మెల్యే పులవర్తి రామాంజనేయులు, ప్రభుత్వ అంచనాల సమితి(ఈసీ) చైర్మన్‌గా మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ గా ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్‌ను నియమించారు.





## నెల్లి పౌండేషన్ పురస్కారానికి కొయ్యలగూడెం పాఠశాల విద్యార్థుల ఎంపిక

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్ నెల్లి ఫౌండేషన్ వారు ప్రతి సంవత్సరం ఎస్సీ ఎస్టీ వెనకబడిన తరగతుల విద్యార్థులు 9 ,10 వ తరగతి విద్యార్థులకు ప్రతి సంవత్సరం నగదు ప్రోత్సాహం అందిస్తున్నారు ఈ సంవత్సరానికి 9వ తరగతి పదవ తరగతులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జే హర్షిత 3000 రూపాయలు ఎం భవాని 2500 రూపాయలు ఎం రేణుక 2000 రూపాయలు నగదు ప్రోత్సాహానికి ఎన్నికయ్యారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాల్వాది దుర్గయ్య మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకొని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకి మంచి పేరు తీసుకురావాలని నగదు ప్రోత్సాహం అందించిన నెల్లి ఫౌండేషన్ వారికి పాఠశాల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గా గుమాసు. ముత్తయ్య, ఏదులాపురం. గోపాలరావు ఎన్నిక.




ప్రజా గొంతుక న్యూస్ ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ) అనుబంధ తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గా గుమాస్ .ముత్తయ్య, ఏదులాపురం. గోపాలరావు లను పాల్వంచ కేటీపీఎస్ ప్రాంగణంలో జరిగిన గ్రామపంచాయతీ కార్మికుల జిల్లా మహాసభలో ఎన్నుకున్నట్లు టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ సభలో జీవో నెంబర్ 51 సవరించి మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని, జీవో నెంబర్ 60 ప్రకారం గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించాలని, గ్రామపంచాయతీ కార్మికులకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ప్రతినెల జీతాలు చెల్లించాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ తదితర సౌకర్యాలు కల్పించాలని, గ్రామపంచాయతీ కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్ అయిదు లక్షలు చెల్లించాలని, అర్హత కలిగిన పంచాయతీ గుమాస్తాలను సహాయ కార్యదర్శులుగానియమించాలని,గ్రామపంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని తదితర తీర్మానాలను చేసినట్లు తెలిపారు.

## కేంద్ర బడ్జెట్లో విద్యా రంగానికి మొండి చేయి




ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్ చౌటుప్పల్ మండలం లో హైవే పైన ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బడ్జెట్ పత్రాలను దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులు లోయ్, గురజాడా స్ఫూర్తితో 2025- 26 సంవత్సరానికి కేంద్ర బడ్జెట్ నిర్మల సీతారామన్ ప్రవేశ పెట్టారు. మొత్తం బడ్జెట్ 50,65,345 కోట్లలో విద్యారంగానికి 1,28,650 కోట్లు కేటాయించడం జరిగింది. 2.53% మాత్రమే విద్యారంగాన్ని కేటాయించారు. 2023 24 లో 3.16 శాతం, 2024 25లో 1.53 శాతం కేటాయించారు, ఉన్నత విద్యలో చూసుకుంటే 2023 24లో 1.6% 2024 25లో 1శాతం అదేవిధంగా 2025-26 లో 0.98% కేటాయించడం జరిగింది. 2025 -26లో పాఠశాల విద్యకు 1.5 శాతం మాత్రమే నిధులు కేటాయించడం జరిగింది, ఈ బడ్జెట్లో తెలంగాణకు సంబంధించింది ఒక రూపాయి కూడా విడుదల చేయకుండా రాష్ట్రాల హక్కులను కాలయాపన చేస్తుందని,దేశంలో ఉన్నటువంటి యూనివర్సిటీలకు సంబంధించిన బడ్జెట్ ప్రస్తావించలేదు, పూర్తిగా విద్యలో కాషాయకరణం, ప్రైవేటీకరణ చేసే విధంగా ప్రయత్నాలు జరుగుతాయని అదేవిధంగా తెలంగాణలో ఉన్నటువంటి విశ్వవిద్యాలయాలు ఉస్మానియా కాకతీయ మహాత్మా గాంధీ ఇతర యూనివర్సిటీలకు నిధులు కేటాయించడం లేదని, యూనివర్సిటీలను పూర్తిగా కాలయాపన చేస్తుందని యూనివర్సిటీల ఊసే ఎత్తడం లేదని ,ఉన్నత విద్యను పూర్తిగా అరగోత నిధులతో విద్యారంగాన్ని ఈ బడ్జెట్ ఏ మాత్రం సరిపోదని డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం పునరాలోచించే విద్యారంగానికి 10% నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు బర్రె రాజు ఎస్ఎఫ్ఐ మాజీ మండల కార్యదర్శి పల్లె శివ మండల ఉపాధ్యక్షులు వరుణ్ నాయకులు విక్రం,శివ, శివాని , స్వాతి తదితరులు పాల్గొన్నారు

## వక్ఫ్ బోర్డు మస్జిద్ సరాయే మీరాలం రంజాన్ ఏర్పాట్లకై చర్యలు తీసుకోవాలి

### సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ కు మస్జిద్ ముసల్లియాన్ వినతి




(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: మిర్యాలగూడ:నల్లగొండ జిల్లా:ఫిబ్రవరి:04నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం పురాతన, వక్ఫ్ బోర్డు ఆధీనంలోనీ సరాయే మీరాలం మస్జిద్ కమిటీ పదవీ కాలం 16 నవంబర్ 2024న ముగిసిందని, అప్పటి నుండి ఆలనా పాలన చూడాల్సిన బాధ్యత వక్ఫ్ బోర్డుదన్నారు. బోర్డు తరఫున ప్రతినిధిని నియమించలేదన్నారు.రంజాన్ ఉపవాసాల మాసం మార్చి ఒకటి నుండి ప్రారంభం అవుతుందన్నారు. మస్జిద్ కు సున్నం వేసే పనులు, నీటి సరఫరా, విద్యుత్ తదితర సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకు బాధ్యులెవరు లేకపోవడంతో నిర్వహణ కష్టం అవుతుందన్నారు. మిర్యాలగూడ డివిజన్ వక్ఫ్ అధికారి బాధ్యతల దృష్ట్యా జిల్లా వక్ఫ్ ఇన్స్పెక్టర్ ను ఆదేశించి ఏర్పాట్లు చేయించాల్సిందిగా కోరుతూ మంగళవారం సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలెంపాటి కు మస్జిద్ ముసల్లియాన్ వినతి పత్రంసమర్పించారు. కార్యక్రమంలో మస్జిద్ కమిటీ మాజీ సభ్యులు ఎండి.అస్లాం, ముసల్లియాన్ షేక్ అబ్దుల్లా, ఎంఎ.సమీఖాద్రీ, ఎండి.ముజీబ్, ఎండి.ఆరిఫ్, ఎండి.జహంగీర్, ఎండి మోహిద్, ఖాజా హమీదుద్దీన్, ఎస్కే.అయూబ్ పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 10న హైదరాబాద్ లో ధర్నాజయప్రదం చేయండి

### పాలడుగు ప్రభావతి ఐద్వా జిల్లా కార్యదర్శి పిలుపు.




(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నల్గొండ జిల్లా:ఫిబ్రవరి:04పెట్టుబడి దారులుకు దోచిపెట్టి పేద ప్రజలకు వ్యతిరేక మైన బడ్జెట్ కు నిరసనగా ఈ నెల 10న ఇందిరపార్క్ హైదరాబాద్ లో జరిగే నిరసన ధర్నా ను జయప్రదం చేయాలనీ ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి డిమాండ్ చేశారు. ఐద్వా పట్టణ కమిటీ సమావేశం నుస్రత్ అధ్యక్షతన సుందరయ్య భవన్ లో జరిగింది. ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ ఇది మహిళా సంక్షేమ బడ్జెట్ కాదు కార్పొరేట్లకు అనుకూలమైన బడ్జెట్ సబ్ కా వికాస్ అని చెప్తున్నారు. మహిళలకు మేలు జరిగే బడ్జెట్ కాదు మహిళా సంక్షేమానికి, ప్రజలు సంక్షేమానికి బడ్జెట్ కేటాయింపులు తగ్గించారు. దీన్నిబట్టి చూస్తే కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రజల సంక్షేమం పట్ల, మహిళల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేదని అన్నారు. 10న ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నాలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ఐద్వా పట్టణ కార్యదర్శి భూతం అరుణకుమారి మాట్లాడుతూ నిత్యం మహిళలపై జరుగుతున్న హత్యలు హత్యాచారాల గురించి ఈ సమావేశంలో చర్చిస్తూ ఐద్వా మహిళలకు ఎల్లవేళలా తోడు ఉంటుందని అన్నారు. ముఖ్యంగా మహిళలు విద్యార్థి యువకులు ఎదుర్కొంటున్న నిరుద్యోగ సమస్యలపై ఎలాంటి ప్రతిపాదనలు లేవు బిజెపి ప్రభుత్వం ప్రవేటు పెట్టుబడులు ప్రోత్సహించడమే నిరుద్యోగ సమస్యలకు పరిష్కారమని అనుకుంటున్నారు ఆర్థిక మంత్రి చిన్న చిన్న కంపెనీలను ప్రోత్సహించడం వలన ఉపాధి పెరుగుతుంది అంటున్నారు కానీ 48 శాతం చిన్న మధ్య తరగతి పరిశ్రమలు మూతపడ్డాయి. ఈ కార్యక్రమంలో కనుకుంట్ల ఉమారాణి,కుంభం లక్ష్మమ్మ, నుస్రత్ ఉన్నిస్సా,చినపాక మంజుల,బోరుగొండ్ల నాగమణి అస్మా, ఆండాళ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆరాధ్య జన్మదిన వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్// బోనకల్ ప్రతినిధి మంద అశోక్ ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ నాయకులు మేకల రమేష్ కుమార్తె ఆరాధ్య జన్మదిన వేడుకలు మరుసుమల్లి గ్రామంలో గల శ్రీ విశ్వభారతి పబ్లిక్ స్కూల్ నందు స్కూల్ ప్రిన్సిపాల్ కుంపటి కన్నయ్య ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా కన్నయ్య మాట్లాడుతూ ఆరాధ్య జన్మదిన వేడుకలు మా పాఠశాల నందు మా ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అందరి ఆధ్వర్యంలో జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని వారు అన్నారు ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు రమేష్ మాట్లాడుతూ నా కుమార్తె ఆరాధ్య జన్మదిన వేడుకలు పాఠశాల నందు జరగటం ఎంతో ఆనందంగా ఉందని వారు అన్నారు, ఈ కార్యక్రమంలో ఆరాధ్య తల్లిదండ్రులు మేకల రమేష్ కోటేశ్వరి ఉపాధ్యాయులు పిల్లి రంగయ్య జయరాజు నరేష్ నాగరాజు చిట్టిబాబు నందిని కళ్యాణి సౌజన్య అఖిల నాగమణి సరళ అశ్వని అనిత తదితర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 7 న లక్ష డప్పులు వేయి గొంతులు కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలి



ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్ దేవలమ్మ నాగారం లో ఫిబ్రవరి 7 నా మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు లక్ష డప్పులు వేయిల గొంతుల కార్యక్రమం విజయవంతం చేయడం కోసం ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు ఉబ్బు వెంకటయ్య చింతల సాయిలు ఊదరి నరసింహ వచ్చారు. ఇట్టి కార్యక్రమంలో మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు బొడ్డు శ్రావణ్ మాదిగ మండల ఉపాధ్యక్షులు చీమకండ్ల శ్రీనివాస్ మాదిగ దేవలమ్మ నాగారం గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు కుంటి గణేష్ ఉపాధ్యక్షుడు బొమ్మ మల్లేష్ ప్రధాన కార్యదర్శి బొమ్మ విష్ణు గ్రామ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బొమ్మ సాలయ్య బొమ్మ అనిల్ కుమార్ వడ్డేపల్లి రాజు ఏసూరి నరసింహ ఊదరి రమేష్ చీమర్ల లింగస్వామి చీమకండ్ల యాదయ్య కుంటి పాపయ్య కుంటి మల్లయ్య బొమ్మ నరసింహ వడ్డేపల్లి బుచ్చయ్య బొమ్మ పుల్లయ్య కుంటి నరసింహ చీమ కండ్ల, పెంటయ్య.. బొమ్మ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## కోటయ్య చిత్రపటానికి పుష్పాంజలిఘటించిన హాలియా మున్సిపల్ చైర్మన్ ఎడవెల్లి నరేందర్ రెడ్డి



(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి )షేక్ షాకీర్:నాగార్జున సాగర్ నియోజక వర్గం : ఫిబ్రవరి:04నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం హాలియా మున్సిపాలిటీ చైర్మన్ ఎడవెల్లి అనుపమ నరేందర్ రెడ్డిహాలియా మున్సిపాలిటీ ఇబ్రహీంపేట గ్రామం లో 1 వ వార్డులో నివసిస్తున్నటువంటి పేరూరి.కోటయ్య అకాల మరణం చాలా దురదృష్టకరము అని తెలియజేస్తూ కోటయ్య చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి న హాలియా మున్సిపల్ చైర్మన్ ఎడవెల్లి నరేందర్ రెడ్డి,కోటయ్య పెద్ద కుమారుడు పేరూరి శ్రీనివాస్ ను పరామర్శించి వాళ్ల కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయం చేస్తూ ధైర్యంగా ఉండాలని తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో పేరూరి.గోవింద్, పేరూరి కోటయ్య, అనుముల సాయి, చినాల రవి, నాగేల్లి అంజి, అనుముల అచ్చాలు, ఆవుల సైదులు, వజ్జ సైదులు, పేరూరు శ్రీకాంత్, అనుముల నరేష్ మరియు లింగాల ప్రభాకర్ తదితర కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.



## దశదిన కర్మ కార్యక్రమానికి 50 కేజీల బియ్యం అందజేసిన రాణా ప్రతాప్ రెడ్డి .

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 04 ఫిబ్రవరి 2025.చెన్నారావుపేట మండలం గురిజాల గ్రామానికి చెందిన పసునూరి సారమ్మ గారు ఇటీవల అకాల మరణం చెందిన విషయం తెలుసుకొని , వారి దశదిన కర్మ కార్యక్రమానికి 50 కేజీల బియ్యం అందజేసిన బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి . ఈ కార్యక్రమంలో ఆముదాల సతీష్ గారు, ఆముదాల సంపత్ గారు, పుంజాల సురేష్ గారు, ఆముదాల రమేష్ గారు, ఆముదాల రాము గారు, తాటికాయల మహేందర్ గారు, మైసు నాగరాజు గారు, పసునూటి శివశంకర్ గారు, పుంజాల రమేష్ గారు, చిన్న పెల్లి హరీష్ గారు, ఆరేపల్లి మహేందర్ గారు, పుంజాల సుమన్ గారు, నర్సయ్య గారు మరియు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,ఫిబ్రవరి 4 :మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్రానికి చెందిన బాధితురాలు కర్రె అమూల్య కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సహకారంతో తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా ఆధ్వర్యంలో 21,000 వేల రూపాయల చెక్కు తాజా మాజీ ఉపసర్పంచ్ రాజంపేట పద్మ వెంకటేష్ చేతుల మీదుగా బాధితులకుఅందజేశారు. ఈ కార్యక్రమంలో, గ్రామ కమిటీ అధ్యక్షులు ముద్ద గల లక్ష్మీ నరసయ్య, వంజరి కొండల్ టిఆర్ఎస్ నాయకులు రామా గౌడ్, రమేష్ గుప్తా,త్రినేష్ గౌడ్ ఒరేయ్ శ్రీనివాస్ యాదవ్, పంబల సంతు, దొడ్ల అశోక్, కొవ్వూరి వెంకటేష్, పంబాల భూమేష్, బసంపల్లి సుదర్శన్ గౌడ్,బానూరి నాగరాజు గౌడ్ కుంట లింగం పెద్దకొల ప్రశాంత్, పెద్దకొల ప్రవీణ్, జగదీష్, బలరాం అంజి తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలకు ఎల్ఈడి టీవీ అందజేసిన మహేష్ గుప్తా.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఫిబ్రవరి 4 : మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో పేద విద్యార్థిని,విద్యార్థులకు సాంకేతిక విద్యనుప్రసార మధ్య ద్వారా విద్యార్థులకు ఉన్నంత విద్య సులువుగా అర్థమవుటకు ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా తన సొంత నిధులనుండి 30,000వేల రూపాయల విలువచేసే ఎల్ఈడి టీవీ బహుకరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, పి ఎం జి యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మంచానికే పరిమితమైన పేదింటి యువకునికి హైదరాబాద్ లో కార్పొరేట్ వైద్యం

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్ ఇచ్చిన మాటప్రకారం మరోసారి మానవత్వం చాటుకున్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామంలో సంవత్సరం క్రితం గ్రామపంచాయతీ ట్రాక్టర్ వెనుక నుండి ఢీ కొట్టిన ఘటనలో తీవ్రంగా గాయపడి మంచానికే పరిమితమైన తిగుళ్ల భాను అనే యువకుడిని జనవరి 26 న ఇంటికి వెళ్లి పరామర్శించారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి.భాను కోలుకోవడానికి ఆర్థిక సాయంతో పాటు హైదరాబాదులో మెరుగైన చికిత్స అందిస్తానని ఆరోజు కుటుంబానికి హామి ఇచ్చారు ఎమ్మెల్యే వెంటనే తన సిబ్బంది ద్వారా బాను వైద్య రిపోర్టులు తెప్పించి హైదరాబాద్ జూబ్లీహిల్స్ అపోలో డాక్టర్ల ను కన్సల్ట్ అయ్యారు. మంగళవారం రోజు ఉదయం తన సొంత ఖర్చులతో చిన కొండూరు గ్రామానికి ప్రత్యేక అంబులెన్సు పంపించి భాను ను అపోలో ఆసుపత్రికి తీసుకొచ్చి మెరుగైన వైద్యం చేయిస్తున్నారు.వైద్యం ఎలా అందుతున్నదని స్వయంగా ఆసుపత్రికి వెళ్లి డాక్టర్స్ తో మాట్లాడి మెరుగైన చికిత్స అందిచాలని డాక్టర్లను కోరారు.పేదలమైన మాకు దగ్గరుండి చికిత్స చేయిస్తున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని హత్తుకుని కన్నీటి పర్యంత మయ్యారు. బాను కుటుంబ సభ్యులు.భాను కోలుకునేల చేస్తానని కుటుంబ సభ్యులకు మరోసారి హామీ ఇచ్చిన రాజగోపాల్ రెడ్డి.



# కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని రంగాల వారికి ప్రయోజనకరంగా ఉంది

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల బీజేపీ కార్యాలయం లో మన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ని అన్ని రంగాల వారికీ ప్రయోజనం కరంగా ఉండడం తో సంతోషం వ్యక్తం చేసిన బీజేపీ కార్యకర్తలు ఈ కార్యక్రమం లొ మండల అధ్యక్షులు నూప రమేష్ మాట్లాడుతూ ప్రధాన ఆర్థిక వ్యవస్థలన్నింటిలోకి భారతదేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతునది,ప్రభుత్వ ట్రాక్ రికార్డ్ మరియు నిర్మాణాత్మక సంస్కరణలు ప్రపంచ దృష్టిని ఆకర్షించాయ్ "ఈ కాలంలో భారతదేశ సామర్థ్యం సామర్థ్యంపై విశ్వాసం పెరిగింది".రాబోయే ఐదు సంవత్సరాలను'సబ్ కా వికాస్ ' (అందరికీ అభివృద్ధి) సాకారం చేసుకోవడానికి ఒక "ప్రత్యేక అవకాశం"గా అభివర్ణిస్తూ,"తెలుగులోని గొప్ప కవి మరియు నాటక రచయిత గురజాడ అప్పారావు'ఒక దేశం అంటే దాని నేల మాత్రమే కాదు,ఒక దేశం దాని ప్రజలు' అని అన్నారు.దీనికి అనుగుణంగా,మనకు,వీక్షిత్ భారత్ పేదరికం లేని దేశం,100% నాణ్యత, మంచి పాఠశాల విద్య,అధిక-నాణ్యత సరసమైన మరియు సమగ్ర ఆరోగ్య సంరక్షణ, అర్థవంతమైన ఉపాధితో 100% నైపుణ్యం కలిగిన శ్రమ, ఆర్థిక కార్యకలాపాలలో 70% మహిళలు మరియు రైతులు మన దేశాన్ని ప్రపంచానికి ఆహార బుట్టగా మారుస్తునం అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లాకౌన్సిలర్ నెంబర్ బాబా పాహిమ్ గారు సీనియర్ నాయకులు రత్తయ్య.తరుణ్ రెడ్డి.ఇరప్ప సుబ్బారావు.కుప్ప మాధవరావు మల్లాల ప్రశాంత్ వెంకటేశ్వర్లు.బంధ మధు. సింతా సుధాకర్ సీమల మద్రి సాయి దూడ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ హెచ్ ఆర్ సి వరంగల్ జిల్లా అధికార ప్రతినిధిగా నర్మెట యాదగిరి

### నియామక ఉత్తర్వులు అందించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య .

వరంగల్ జిల్లా: చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ), 04 ఫిబ్రవరి 2025.నర్సంపేట (వరంగల్ జిల్లా): జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య వరంగల్ జిల్లా అధికార ప్రతినిధిగా నర్మెట యాదగిరి ని నియమిస్తూ నియామక ఉత్తర్వులు అందించినట్లు వరంగల్ జిల్లా అధ్యక్షులు నల్ల రవి కిరణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘం రమేష్ తెలిపారు. ప్రజా సమస్యలపై అవగాహన కలిగిన సామాజిక ఉద్యమకారుడు నర్మెట యాదగిరిని గుర్తించి ఈ పదవిని అప్పగించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధిగా నియామకమైన నర్మెట యాదగిరి మాట్లాడుతూ తనకు ఈ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య సార్, రాష్ట్ర కమిటీ సభ్యులు గోరపూడి భాస్కరరావు, గ్రేటర్ వరంగల్ ప్రధాన కార్యదర్శి కోమాండ్ల శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు రవి కిరణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు దిలీప్, నల్లబెల్లి మండల అధ్యక్షులు కిషోర్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. అవినీతి, అక్రమాలకు తావులేని సమాజం కోసం నిజాయితిగా కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.





## సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తా

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో తన నివాసం వద్ద రోజువారి కార్యాచరణలో భాగంగా మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నియోజకవర్గం ప్రజలతో కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అలాగే పలువురుఆహ్వానాలను అందజేశారు.అనంతరంవారి ఆహ్వానాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ..ప్రజాపాలనలో మన ప్రభుత్వం దూసుకెళ్తుందాన్నారు.. ప్రజల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షునిగా నూతన గా ఎన్నిక

ప్రజా గొంతుక జనవరి 4 డివిజన్ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ భారతీయ జనతా పార్టీ జిల్లా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీ నాగం వర్షిత్ రెడ్డి నల్లగొండ జిల్లా కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి వారికి హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు వానం నరేందర్ రెడ్డి దేవరకొండ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు వస్కుల సుధాకర్ జల్దా భాస్కర్, సముద్రాల సహదేవ్, చిలక రాజు బిక్కు తదితరులు పాల్గొన్నారు

## బిజెపి నాయకుల కు ఘన స్వాగతం పలికిన చౌటుప్పల్ బిజెపి శ్రేణులు





ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్ భారతీయ జనతా పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులుగా రెండవసారి నియమితులై చౌటుప్పల మండలానికి విచ్చేసిన డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి కి బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి కి మాజీ ఎమ్మెల్సీ రామచంద్రా రావు కి ఆందోల్ మైసమ్మ గుడి వద్ద చౌటుప్పల్ మండలం అండ్ మున్సిపల్ బిజెపి పార్టీ మరియు బీజేవైఎం ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికి పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా గంగిడి మనోహర్ రెడ్డి ని మాజీ ఎమ్మెల్సీ రామచంద్రా రావు ని జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి ని శాలువాలతో సత్కరించారు.అనంతరం డాక్టర్ నాగ%శీ% వర్షిత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ల బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దిండు భాస్కర్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేయించి జన్మదిన వేడుకలను నిర్వహించనైనది.ఈ స్వాగత కార్యక్రమంలో దూడల భిక్షం గౌడ్ కైరంకొండ అశోక్ కడారి కల్పన కంచర్ల గోవర్ధన్ రెడ్డి రమణ గొని శంకర్ చినుకుని మల్లేశం కంది లక్ష్మారెడ్డి బత్తుల జంగయ్య గౌడ్ దాసోజు బిక్షమాచారి శాగా చంద్రశేఖర్ రెడ్డి పబ్బు వంశీ కట్ట కృష్ణ మునగాల తిరుపతిరెడ్డి పోలోజు శ్రీధర్ బాబు వనం ధనంజయ కడవేరి పాండు మిరియాల రవి కడారి ఐలయ్య నందగిరి వెంకటేశం ప్రభాకర్ రెడ్డి చింతల ఎల్లేష్ పందుల శరత్ సిలువేరు భాస్కర్ అంతటి శివ పల్లె వెంకటేష్ తోకల సాయి అల్మాస్ పేట గౌతమ్ చెన్నగొని శివ అయితగోని వినయ్ గట్టు పవన్ సంతోష్ సాయి వల్లె వెంకటేష్ నాతి సురేష్ నందగిరి కార్తీక్ నూకల సాయి తదితరులు పాల్గొన్నారు.



## ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్ర ఫారెస్ట్ కార్పొరేషన్ చైర్మన్

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం గ్రామంలోని శ్రీ ముత్యాలమ్మ అమ్మవారిని తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య, అశ్వరావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు మంగళవారం అమ్మవారిని దర్శించుకున్నారు. 23వ జాతర మహోత్సవాల సందర్భంగా ఆలయానికి విచ్చేసిన వీరికి ఆలయ కమిటీ చైర్మన్ చుక్క గణేష్ రెడ్డి ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలకగా.అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో నిర్వహించే అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. టిపిసిసి సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్, దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరమాచినేని వినీల్, భద్రాచలం పట్టణ అధ్యక్షులు, పరిమి శ్రీనివాసరావు, టీపీసీసీ మీడియా %ఊ% కమ్యూనికేషన్స్ జిల్లా కన్వీనర్ కనుబుద్ధి దేవా, జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ పూజారి సూర్యచంద్రరావు, మండల ఉపాధ్యక్షులు, నటరాజ స్వామి, తెల్లం హరికృష్ణ, నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్, యూత్ మండల అధ్యక్షులు, సిద్ది ప్రవీణ్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సిరపు అప్పల రెడ్డి, చిట్టిబాబు గడ్డం బాలాజీ, దర్శి సాంబశివరావు, మద్ది కుమారి, వాసిరెడ్డి సాంబశివరావు,కొల్లాపూడి వరుణ్,డింగి సందీప్ రెడ్డి, కెల్లా శేఖర్,శంకర్ వాసం రామ్ కుమార్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు



## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణి.

శివంపేట ప్రజా గొంతుక న్యూస్, ఫిబ్రవరి 4:మెదక్ జిల్లా.శివంపేట మండలం,బిమ్లా తాండ గ్రామ పంచాయతీకి చెందిన గుగులోతు మాలి, కేతావత్ జూమ్లి, కేతావత్ దుర్గమ్మ లకు టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ తాలూకా ఇంచార్జ్ మరియు శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా సహకారంతో వచ్చిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన టి పిసిసి ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ తాలూకా ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి.ఈ కార్యక్రమంలో శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వారాల గణేష్, దురుగ్య నాయక్ ,కమలయ్య గారి వెంకటేష్,మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రైతులు మేలుకోండి సాగు నీటికై గళమెత్తండి

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్ చౌటుప్పల్ మండలం లక్కారం గ్రామంలో ఆంధోల్ మైసమ్మ జలసాధన సమితి సభ్యులు గ్రామ రైతులతో సమావేశమైనారు. సాగునీరు లేక పంట భూములు ఎడారిగా మారి వ్యవసాయం బంద్ పెట్టె పరిస్థితి వస్తున్నదని రైతులకు అవగాహన కలిపించారు. అదేవిదంగా సమితి సభ్యులు మాట్లాడుతూ రైతులకు, రైతు కూలీలకు సబ్బండ వర్గాలకు అందరికీ తెలియ చేయునది. ధర్మోజీగూడెం శ్రీరాములవారి ఆజ్ఞతో 5/2/2025 బుదవారం రోజున ఉదయం ధర్మోజీగూడెం గ్రామంలో బొడ్రాయి (నాభీశిల) వద్ద సమావేశం ఉన్నది.ఈ ప్రాంతములోని చెరువులు, కుంటల్లో నీరు లేక ప్రాంతం అంతయు ఎడారిగా మారిపోవుచున్నది. ఇదేవిధంగా ఉంటే మునుముందు త్రాగడానికి నీరు దొరకక మనుషులకే కాకుండా పశు, పక్షులకు ప్రమాదం ఏర్పడే అవకాశం కలదు.దీనిని నివారించుటకు మన మండలములోని గ్రామాల ప్రజలు ఇప్పటికే మొదటి రోజు దేవలమ్మ నాగారం లో రెండవ రోజు లక్కారం లో



సమావేశం జరిగినది,మరియు రాష్ట్ర రిటైర్డ్ ఇంజనీర్ సంఘ అధ్యక్షులు శ్రీ శ్యాంప్రసాద్ రెడ్డి నాయకత్వంలో సర్వీసులో మరియు రిటైర్డ్ ఇంజనీర్ బృందంతో ఈ ప్రాంతంలో నీటి ఎద్దటి నివారణకు పరిశీలన చేయడం జరిగినది.నీటి లభ్యతకు మనకు ఉన్న అవకాశములను ఎలా సద్వినియోగం చేసుకోవాలి అనే అంశంపై ఈ రోజు మన మండలములో నీటి లభ్యతపై అవగాహన ఉన్నవారు మనతో చర్చించడానికి వస్తున్నారు.కావున అధిక సంఖ్యలో మన గ్రామ ప్రజలు, రైతులు హాజరు కావాల్సిందిగా శ్రీ ఆందోళ్ మైసమ్మ జల సాధన కమిటీ విజ్ఞప్తి చేశారు.

# మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో
# ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం నిర్వహణ

ప్రజా గొంతుక మేడ్చల్ మల్కాజిగిరిమేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో,డీఎన్ఏ ఫింగర్ప్రింటింగ్ అండ్ డయాగ్నోస్టిక్స్ సెంటర్ సీడీఫండ్ సమావేశ మందిరంలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి స్వస్తవ క్యాన్సర్ కేర్ మద్దతు అందించింది.కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ టి. రఘునాథస్వామి మాట్లాడుతూ, క్యాన్సర్ నివారణ,




నియంత్రణ కోసం జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్. హెచ్. ఎమ్ ) ద్వారా అంపీసీడీసీస్ (%చీ% అమలు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా నోట,రొమ్ము గర్భాశయ ముఖం క్యాన్సర్ల స్క్రీనింగ్ అంపీసీడీసీస్ లో కీలక భాగమని తెలిపారు క్యాన్సర్ నియంత్రణలో స్క్రీనింగ్, ముందస్తు గుర్తింపు, నిర్వహణ, తగిన ఆరోగ్య సంస్థలకు రెఫరల్ కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు.క్యాన్సర్ పరిశోధన, నివారణ మార్గాలు, టీకాలపై పలువురు నిపుణులు విలువైన సూచనలు ఇచ్చారు. క్యాన్సర్ నుండి కోలుకున్న సర్వైవర్లు తమ అనుభవాలను పంచుకుంటూ, సాధారణ ప్రజల్లో క్యాన్సర్ పై అవగాహన పెంపొందించడంతో పాటు, ఆరోగ్యకరమైన జీవనశైలి ప్రోత్సాహించాలన్నది అత్యవసరం అని అన్నారు.ఈ లక్ష్యాన్ని గ్రామ స్థాయిలో అంమ్స్ /ఆశ కార్యకర్తలు సమర్థవంతంగా అమలు చేయగలరని తెలిపారు తదుపరి సీడీఎఫ్డీ కార్యాలయం నుండి ఉప్పల్ ఎక్స్ రోడ్ వరకు క్యాన్సర్ అవేర్నెస్ వాక్ నిర్వహించి మానవహారం చేసి ప్రజలకు అవగాహన కలిగేలా చేశారు.

# సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు
# చిన్నారులకు అక్షరాభ్యాసాలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణంలో గల ఎస్ఆర్ డిజి ప్రైమ్ స్కూల్ నందు వసంత పంచమి సందర్భంగా జోనల్ ఇన్చార్జి సతీష్ ఆధ్వర్యంలో చదువుల తల్లి సరస్వతి దేవికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు చిన్నారులకు అక్షరాభ్యాసాలు నిర్వహించి వారి చేత ప్రత్యేక పూజలు చేయించారు.ఈ సందర్భంగా జోనల్ ఇన్చార్జి సతీష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా వసంత పంచమి



సందర్భంగా పలువురు చిన్నారులకు పాఠశాల ప్రాంగణంలో ప్రత్యేక పూజలు చేయించి అక్షరాభ్యాసాలు నిర్వహించినట్లు ఆయన తెలుపుతూ చిన్నారులను మంచిగా చదువుకోవాలని ఆయన ఆశీర్వదించారు.అనంతరం వారికి స్వీట్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ,పాఠశాల టీచింగ్,నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ పై కేసు నమోదు. తీవ్రంగా ఖండిస్తున్నాం...

ప్రజా గొంతుక పెద్దపల్లి జిల్లా ప్రతినిధి:సిద్దిపేట జిల్లాలోని మండలం అక్కన్నపేట, గోవర్ధనగిరి గ్రామపంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటస్వామి పై పెట్టిన అక్రమ కేసు వెనకకు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు విధులు బహిష్కరించి ధర్నాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఆవాల ప్రసాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల దేవేందర్ జిల్లా కోశాధికారి మల్యాల కుమార్,ఉపాధ్యక్షులు ముప్పిడి నగేష్,రాష్ట్ర సహాయ కార్యదర్శి దుర్గం శ్రీనివాస్,జిల్లా కార్యదర్శి ఉప్పులేటి పవన్ మరియు జిల్లా కార్యవర్గం డిమాండ్ చేయడం జరిగింది సిద్దిపేట జిల్లా గోవర్ధనగిరి గ్రామంలో ఉపాధి హామీ పథకం పనుల్లో భాగంగా ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటస్వామి పని ప్రదేశం కు వెళ్లి కూలీల హాజరు నమోదు చేసుకొని కూలీలకు తగు జాగ్రత్తలు చెప్పి ఒక ఫీల్డ్ అసిస్టెంట్ కు రెండు గ్రామపంచాయతీలు ఉండడం వలన మరొక గ్రామ



పంచాయతీకి హాజరు తీసుకోవడానికి వెళ్లడం జరిగింది. అదే క్రమంలో అక్కడ మట్టి పనులు చేస్తున్న కూలీలు త్రవ్వడానికి గట్టిగా వస్తుంది అని నీలు పోసి పనిచేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు బండారాలు మీద పడి తల్లి కూతుర్లు మరణించడం జరిగింది ఫీల్డ్ అసిస్టెంట్ అక్కడ ఉన్న కూలీలకు బండ రాళ్లు మీద పడుతాయి అక్కడ పనులు చేయకండి అని చెప్పిన గాని ఫీల్డ్ అసిస్టెంట్ ఉన్నంతసేపు అక్కడ చేయకుండా ఉండి ఫీల్డ్ అసిస్టెంట్ మరొక గ్రామ పంచాయతీకి వెళ్లిన తర్వాత అక్కడ పని చేయడం వలన ప్రమాదవశాత్తు తల్లి కూతుర్లు బండారాలు మీద పడి మరణించడం జరిగింది దానికి ఫీల్డ్ అసిస్టెంట్ కారణమని కేసు నమోదు చేయడం అన్యాయమని గ్రామ పంచాయతీ తీర్మానం ఇచ్చిన కార్యదర్శిని వర్క్ ఎస్టిమేషన్ వేసిన అధికారులను సాంక్షన్ ఇచ్చిన అధికారులను ప్రక్కన పెట్టి ఫీల్డ్ అసిస్టెంట్ పై కేసు నమోదు చేయడం కరెక్ట్ కాదు ఫీల్డ్ అసిస్టెంట్ ఒక గ్రామ పంచాయతీకి ఒక్కరే ఉండాలి కానీ కొన్ని చోట్ల ఒక ఫీల్డ్ అసిస్టెంట్ మూడు నాలుగు గ్రామ పంచాయతీలకు వెళ్లాల్సిన అవసరం వస్తుంది మరి అలాంటి అప్పుడు ఫీల్డ్ అసిస్టెంట్ పై ఏ విధంగా కేసు పెడతారు అని ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ సంఘాలు ఖండించడం జరుగుతుందని తెలిపారు.

## పలు గ్రామాల్లో భారాస క్లస్టర్ ఇంచార్జ్ ల సమావేశం

ప్రజా గొంతుక న్యూస్/జనగామ రూరల్:జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు భారాస క్లస్టర్ ఇంచార్జిలు మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి ప్రేమలత రెడ్డి,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మేకల రాంప్రసాద్, కౌన్సిలర్ లు మారబోయిన పాండు, ఎండీ సమద్,పట్టణ యూత్ అధ్యక్షులు ఉల్లెంగుల సందీప్ లు మంగళవారం జనగామ మండలం లోని చీటకోడూరు,చౌడారం, మరిగడి గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలతో సన్నహాక సమావేశాలు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి



చేయాలన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ లను నెరవేర్చకుండా చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించాలని కోరారు.రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాలు సాధించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

## కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టి పెట్టాలి

### బీజేపీ మండల అధ్యక్షులు కొండబోయిన సంపత్ యాదవ్

ప్రజా గొంతుక న్యూస్/లింఘాలఘనపురం :కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీ హామీలపై దృష్టి పెట్టాలని ప్రతి పేద కుటుంబానికి వాటిని అమలు అయ్యేలా చూడాలని బీజేపీ మండల అధ్యక్షులు కొండబోయిన సంపత్ యాదవ్ అన్నారు.మంగళవారం బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు కొండబోయిన సంపత్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు సంపత్ మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదలు మధ్యతరగతి ప్రజలు ఉద్యోగులకు ఎంతో మేలు చేస్తుందని అన్నారు.12 లక్షల ఆదాయం వరకు పన్ను రద్దుతో చాలావరకు మధ్యతరగతి మరియు ఉద్యోగస్తులకు ఉపశమనం లభించింది అన్నారు.బడ్జెట్ లో తెలంగాణ పేరును ప్రస్తావించకపోతే తెలంగాణకి ఏమీ ఇవ్వనట్లా అని కాంగ్రెస్



మేధావులను ప్రశ్నించారు.కేంద్రం అమలు చేసే అన్ని పథకాలలో తెలంగాణ కూడా భాగస్వామిగా ఉంటుందని గుర్తు చేశారు.అర్బన్ స్టేట్ గా ఉన్న తెలంగాణకు పదివేల కోట్లు రాబోతున్నాయని రాష్ట్రంలో 125 అర్బన్ లోకల్ బాడీస్ కు అమృత్ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని అన్నారు.సామాన్యులే వికసిత్ భారత్ మిషన్ ను ముందుకు తీసుకెళ్లేలా ఈ బడ్జెట్ తోడ్పడుతుందని కొనియాడారు.కాంగ్రెస్ ఇప్పటికైనా డైవర్షన్ పాలిటిక్స్ మానుకొని ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టి పెట్టాలని లేదంటే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ కెమిడి నాగరాజు,ఎదునూరి నాగరాజు,సందీప్,రవీందర్ రెడ్డి దయాకర్ రెడ్డి,కళ్ళే గణేష్,జుట్టు యకేశ్,సాయికుమార్, నవీన్,రాజు,ఆకుల రవి,రవీందర్ రెడ్డి,సిద్ది రాజు పాల్గొన్నారు.



## శివన్నామస్మరణతో మారు మ్రోగుతున్న శివాలయం

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ ఓం నమః శివాయశివాయ నమః హార హార మహాదేవ శంభో శంకర శివన్నామస్మరణ తో మారు మ్రోగుతున్న శివాలయం రాయికల్ మండలం లోని అల్లిపూర్ గ్రామములో శివ భక్తులు 21 రోజులు అర్ధ మండలం దీక్ష స్వీకరించినారు శివరాత్రి కి ముందు 41 రోజులు మరియ 21వ రోజులు శివదీక్ష స్వీకరించిన శివ భక్తులు ప్రతి దినము ఉదయం మరియు రాత్రి దీక్ష నియామలు పాటించుచు రుద్రాభిషేకం చేస్తూ శివుని పూజాస్తున్నారు ఇట్టి దీక్ష స్వీకరించన భక్తులు కోరకు 41 రోజులు భిక్ష, ఆల్పాహారం శివ స్వాముల అన్నదాన వెల్ఫేర్ సొసైటి ట్రస్టు ద్వారా నిర్వహించుచున్నామని శివ దీక్ష స్వాములు అన్నదాన ట్రస్టు అధ్యక్షులు, కార్యదర్శి చిట్యాల భూమయ్య, నామని లక్ష్మినర్సయ్య మాట్లాడుతూ గత 15 సం. ల నుండి శివ దీక్ష తీసుకొన్న స్వాములకు ట్రస్టు ద్వారా భోజన వసతి కల్పించుచుకున్నాము మహాశివరాత్రి వరకు దేవాలయం జరిగే పూజా కార్యక్రమములో శివదీక్ష స్వీకరించిన స్వాములు అందరూ పాల్లోనుచున్నారని పూజా కార్యక్రమాలు విజయంతం చేయుచున్నారని శంభో హార హార మహా దేవ శంభో శంకరా అనుచు శివుని కొలుచుచున్నారు ఇట్టి కార్యక్రమంలో శివ దీక్ష అన్నదాన సొసైటి కార్యవర్గం అంగడి భువనేశ్వర్, డా. మోర గణేష్, బండారు ముత్తయ్య, యాదవనేని రాజలింగం, మంద రాజ రెడ్డి, నామని శేఖర్, గోద్దండ్ల శ్రీనివాస్, అజిత్ శివ స్వాములు పాల్గొన్నారు.

# పర్యావరణ సదస్సును జయప్రదం చేయండి



ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి)హైదరాబాదులో ప్రపంచ పర్యావరణ సంస్థ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోశుక్రవారం ఏడో తారీఖున ప్రపంచ పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో న వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సిహెచ్ భద్ర ప్రధాన కార్యదర్శి నిఖిల్ సాయి కోనేటి ఆధ్వర్యంలో హెచ్ ఎండ్ ఆర్ బ్లాక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సహకారంతో యాదాద్రి భువనగిరి జిల్లాలోని పోచంపల్లి మండలం దేశ్ముఖి గ్రామంలో ఉదయం 10 గంటలకు ఏర్పాటు చేసిన సదస్సులో అమెరికా నుంచి ప్రపంచ పర్యావరణ సంస్థ గ్లోబల్ చైర్మన్ డాక్టర్ హరి ఇప్పనపల్లి గారు ప్రపంచ పర్యావరణ సంస్థ సలహాదారులు రాజ్యసభ సభ్యులు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య గారు మరియు ప్రపంచ పర్యావరణ సంస్థ సలహాదారులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సలహాదారులు చంద్రకుమార్ గారు మరియు రాచకొండ డిసిపి గారు తెలంగాణ యంగ్ జర్నలిస్టుల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు టి జితేందర్ రావు గారు కోశాధికారి భారత ప్రభుత్వ ఆహార పంపిణీ సలహాదారులు సభ్యులు రెజ్వాన్ ఉపాధ్యక్షులు వినోద్ రెడ్డి ప్రశాంత్ యాదవ్ మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల హెడ్మాస్టర్ నాగభూషణం గారు హైదరాబాద్ జిల్లా ఆర్డీవో రామకృష్ణ గారు హెచ్ అండ్ ఆర్ బ్లాక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రోగ్రామ్ ఇన్చార్జ్ హరీష్ మరియు వివిధ రంగాల పర్యావరణ ప్రేమికులు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ సదస్సును జయప్రదం చేయబోతున్నారు కావున పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం అంటే దైవాన్ని సంరక్షించుకోవడమే అన్న లక్ష్యంతో ఈ సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు.



# ఆహ్వాన పత్రిక అందజేసిన

## మెట్టుకానీ గూడ ఆలయ కమిటీ సభ్యులు

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129 డివిజన్ మెట్టుకానీ గూడ శ్రీమల్లికార్జున స్వామి ఆలయంలో మల్లికార్జున స్వామి జాతర జరుగుతున్న సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ని ముఖ్య అతిథులుగా పాల్గొనాలని ఆహ్వాన పత్రిక అందజేసిన ఆలయ కమిటీ సభ్యులు నగేష్, యాదయ్య, గోపాల్, అంజి, శ్రీను, శ్రీశైలం యాదవ్



## భారతీయ జనతాపార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులుగా

# నియమితులైన వాళ్దాస్.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,ఫిబ్రవరి 4:మెదక్ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులుగా నియమితులైన వాళ్దాస్ మల్లేష్ గౌడ్ ని బీజేపీ శివంపేట మండల అధ్యక్షులు పెద్దపులి రవి, మండల ప్రధాన కార్యదర్శి అశోక్ సాదుల గార్ల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అనంతరం మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర, నియోజకవర్గ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగిరేల కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొండల్ రావు , ఎరుకల భిక్షపతి , మాజీ సర్పంచ్ గోపియా నాయక్,నాగేందర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, శ్రీధర్ గౌడ్, గిరి, కుమార్, దుబ్బ శేఖర్, చిన్న కృష్ణ, శంకర్, కృష్ణ, సుధాకర్, మహేష్, నాగరాజు, కిషోర్ రెడ్డి, రత్నాకర్, శ్రీకాంత్, శేఖర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వేణుగోపాల్ రెడ్డి కుటుంబాన్ని

# పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నేతలు

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కొంపల్లి మున్సిపాలిటీ రాయల్ పార్క్ లో రియల్ ఎస్టేట్ వ్యాపారి వేణుగోపాల్ రెడ్డి గత నాలుగు సంవత్సరాల నుండి నివాసం ఉంటున్నారు.కొద్ది రోజుల క్రితం తన వ్యక్తిగత కారణాలతో ఆత్మహత్య చేసుకొని మరణించిన విషయం



తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు,మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి భూపతి రెడ్డి అతని కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం మైనంపల్లి హన్మంత్ రావు, కూన శ్రీశైలం గౌడ్, భూపతి రెడ్డి మీడియాతో మాట్లాడుతూ..రియల్ ఎస్టేట్ వ్యాపారి వేణు గోపాల్ రెడ్డి మరణం చాలా బాధాకరమన్నారు..అతని మరణం వారి కుటుంబానికి తీరని లోటు అన్నారు..ప్రభుత్వం తరుపున వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు..ఈ సందర్భంగా కొంపల్లి మున్సిపాల్టి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రశాంత్ గౌడ్,బొంగురి కిషోర్ రెడ్డి, కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్,గరిశే రాజు, రాజేష్ ఉప్పల, శివ కుమార్ గౌడ్, పూర్ణచందర్ రావు, శ్రీనివాస్ యాదవ్, అంజి ముదిరాజ్, శ్రీనివాస్ గౌడ్, సుదర్శన్ రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో డ్రైనేజీ నీటి కుంటలు

ప్రజా గొంతుక న్యూస్ ఫిబ్రవరి 4 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (కొత్తగూడెం) జిల్లా ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రిలో ఆవరణలో డ్రైనేజీ నీరు నిలువ ఉండటం వల్ల రోగులు మరియు సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్య చాలా కాలంగా ఉన్నప్పటికీ, అధికారులు, శాసనసభ్యులు ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి అక్కడున్న పరిస్థితి తెలిసి కూడా దీనిని ఏ మాత్రం దీనిని పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.డ్రైనేజీ నీరు నిలువ ఉండటం వల్ల దోమలు మరియు ఇతర కీటకాలు వృద్ధి చెందుతున్నాయి, దీని వలన రోగులకు వ్యాధులు సోకే




ప్రమాదం ఉంది. అంతే కాకుండా, నీటి నిలువ కారణంగా ఆసుపత్రిలో దుర్వాసన వస్తోంది, ఇది రోగులకు మరియు సిబ్బందికి అసౌకర్యాన్ని కలిగిస్తోంది.ఈ సమస్యపై ఆసుపత్రి సిబ్బంది మరియు రోగులు అనేకసార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ, వారు మాత్రం ఎటువంటి చర్యలు తీసుకోలేదు. దీనితో, ఆసుపత్రిలో పారిశుధ్యం మరియు ప్రజారోగ్యం ప్రమాదంలో పడ్డాయి.ఈ విషయంపై స్థానికులు మరియు రోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు మరియు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# క్రమబద్ధీకరణపై కనికరమేది



ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి ప్రసాద్:జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా ఏఐటియుసి అనుబంధం ప్రభుత్వ వైద్యారోగ్య విభాగం నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్ హెచ్ ఎం) లో సేవలు అందజేస్తున్న ఉద్యోగులు సర్వీస్ పర సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఏళ్లుగా విధులు నిర్వర్తిసున్నా పర్మినెంట్ కావడం లేదు. నగరంతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో వీరు అందించే వైద్య సేవలకు ఎంతో ప్రాధాన్యం ఉంది. రాత్రింబవళ్లు వీరి సేవలను వినియోగించుకుంటున్న ప్రభుత్వం.. క్రమబద్ధీకర ణ చేయడానికి మాత్రం ముందుకు రావడం లేదు. ఈ పథకంలో 25 సంవత్సరాల నుంచి విధులు నిర్వర్తిస్తున్న ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయకపోవడం తో కొందరు ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులకు గురు వుతున్నారు. ఇదిలా ఉండగా సర్వీస్ రెగ్యులరైజ్ అంశంపై తీవ్ర ఇబ్బందులు పడుతున్న వారిని మరో సమస్య వెంటాడుతోంది. గత ఏడు నెలల పీ ఆర్ సి, ఏరియర్స్ ను చెల్లించాల్సి ఉంది ఎన్హెచ్ఎం కాంట్రాక్ట్ , ఔట్ సోర్సింగ్ పద్దతిలో విధులు నిర్వర్తిస్తున్న వారి సర్వీస్ను ప్రభుత్వం వెంటనే రెగ్యులర్ చేయాలి లేదా సమాన పనికి సమాన వేతనం అందించాలి 510 జీఓను ఆల్ క్యాడర్లకు వర్తింపజేసి న్యాయం చేయాలి ఎన్హెచ్ఎం పని చేస్తున్న అన్ని క్యాడర్స్ వారి సర్వీస్లు రెగ్యులర్ చేయాలి లేదా సమాన పనికి సమాన వేతనం అందించాలినెలనెలా సకాలంలో వేతనాలు చెల్లించాలిగత బీ.ఆర్.ఎస్. సర్కారు జారీ చేసిన 510 జీఓ ద్వారా కొన్ని కేడర్ల వారికే అనగా 8 క్యాడర్లకు మేలు జరిగింది.70 క్యాడర్స్ వారికి అందరికీ 510 వర్తించకపోవడంతో సుమారు రాష్ట్ర వ్యాప్తంగా 4 వేల మందికి అన్యాయం జరిగింది. ఈ జీఓను అందరికీ వర్తించేలా చర్యలు తీసుకోవాలి.సమాన పనికి సమాన వేతనం కింద రెగ్యులర్ ఉద్యోగుల తరహాలో జీతభత్యాలు(బేసిక్ పే) చెల్లించాలి, ఉద్యోగులందరికీ 30% వెయిటేజ్ వర్తింపజేయాలి, మహిళా ఉద్యోగులకు 180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలి, హెల్త్ కార్డులు, హెల్త్ ఇన్సూరెన్స్, పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు 10 లక్షల మంజూరు చేయాలి, 61 సంవత్సరాలు నిండిన వారికి నెలకు పింఛన్ 25 వేల రూపాయలు వర్తింపజేయాలి, –కేంద్రం నుంచి 60, రాష్ట్రం నుంచి 40 శాతం నిధులు ప్రతీ నాలుగు నెలలకు మంజూరు కావాల్సి ఉంది. అయితే నిధుల మంజూరు సరిగా లేకపోవడంతో ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకు జీతభత్యాలు సకాలంలో అందని పరిస్థితి నెలకొంది ఎన్హెచ్ఎంలో రాష్ట్రంలో 17, 541 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. నేషనల్ హెల్త్ మిషన్ కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్నారు. 510 మిస్సయిన వారి వివరాలు అర్బన్ హెల్త్ సెంటర్లలో (పీ.హెచ్.ఎం)పబ్లిక్ హెల్త్ మేనేజర్ , అకౌంటెంట్లు, సపోర్టింగ్ స్టాఫ్, మెడికల్ అసిస్టెంట్లు (లేదా) ఎం.ఎన్. ఓ, వాచ్ మెన్ , స్వీపర్, బ్లడ్ బ్యాంకు డీ.ఈ.ఓ, బ్లాక లెవెల్ అకౌంటెంట్ , ల్యాబ్ అటెండర్, ఎస్.ఎన్ .సి.యూ డీఈఓ, ఆరోగ్య మహిళ డీఈఓ, సెక్యూరిటీ గార్డులు, ఓ.టీ టెక్నీషియన్, టీ–హబ్ డీఈఓ, టీ హబ్ మేనేజర్ మేనేజర్, సపోర్టింగ్ స్టాఫ్, పీ.హెచ్.సి డీఈఓ, కాంటిజెంట్ వర్కర్లు, (డైక్)– డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్లో డెంటల్ టెక్నీషియన్, సోషల్ వర్కర్, స్పెషల్ ఎడ్యుకేటర్, సోషల్జిస్ట్, ఎం.సి.హెచ్. ఓ.టి అసిస్టెంట్, ఓటి టెక్నీషియన్, మాతా శిశువు సంరక్షణ కేంద్రం సెక్యూరిటీ గార్డు, సపోర్టింగ్ స్టాఫ్, ఫిజియోథెరపిస్ట్, ఆయుష్ ఎస్.ఎన్ ఏ, ఎఫ్.ఎన్.ఏ, వాచ్మెన్లు, యన్.టి.ఈ.పి లో ఎస్.టి.ఎల్. ఎస్, ఎల్.టీ. సూపర్వైజర్స్, ఎస్.టి.ఎస్., టి.బి.హెచ్.వి., డి.ఈ.ఓ, డి.పి.ఎస్., డి.పి.పీ.ఎం, డీ.పీ.సీ., సూపర్వైజర్ ,పల్లె దావఖన వైద్యాధికారులు (ఎం.ఎల్. హెచ్.పి)%%పాటు పలు కేటగిరీలకు చెందిన వారు పనిచేస్తున్నారు. వీరికి 510 జీవోలో 8 క్యాడర్లకు ఏలా వేతనాలు పెంచారో ఆలాగే మిగతా 70 క్యాడర్లకు కూడా అలాగే వేతనాలు పెంచి న్యాయం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు.. వింగ్ ఆల్ సూపర్వైజర్లతో పాటు పలు కేటగిరీలకు చెందిన వారు నేషనల్ హెల్త్ మిషన్ లో సేవలు అందిస్తున్నారు.





# గణతంత్ర రాజ్యంలో గల్లంతైన గణంకాలు

బీసీ ,ఎస్సీ కుల జనాభాను తగ్గించి అగ్రకులాల జనాభాను పెంచారు 8 శాతం ఉన్న అగ్రకులాలు 5% శాతం పైగా పెరిగితే, 51 శాతం ఉన్న బీసీలు, 18 శాతం ఉన్న ఎస్సీలు పెరగరాసామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉపాధి, రంగాల్లో బహుజనులను (ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలను) అణచి వేసె కుట్రరంగారెడ్డి జిల్లా బిఎస్పి నేత, జిల్లా ఇంచార్జ్ దొడ్డి శ్రీనివాస్ ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో

బహుజన్ సమాజ్ పార్టీ షాద్నగర్ నియోజకవర్గం లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిన కుల గణనను తిరస్కరిస్తూ బిఎస్పి పార్టీ ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది, ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ దొడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ 2014 సంవత్సరంలో కెసిఆర్ ప్రభుత్వం చేపట్టిన కుటుంబ సమగ్ర సర్వే పేరుతో చేసిన గణాంకాలకు, నేడు రేవంత్ రెడ్డి నేతృత్వంలో నడుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన గణంకాలకు పొంతనలేదని ఈ సర్వేను తిరస్కరిస్తున్నట్లు తెలిపారు, 2014లో నుండి 2024 వరకు అగ్రకులాల జనాభా 5% శాతానికి పైగా జనాభా పెరిగినట్లు లెక్కలేసారని,బీసీ జనాభాను మాత్రం 5% శాతం తగ్గినట్లు లెక్క చూపారన్నారు, ఇది బీసీలను అణచి వేసి కుట్ర అని ఎదేవ చేశారు , సమగ్ర కుటుంబ సర్వేలో 18 శాతం ఉన్న



షెడ్యూల్ కులాల జనాభా నేడు జరిగిన 17 శాతం గా తగ్గిస్తూ తప్పుడు లెక్కలు చెప్పారన్నారు, అగ్రకులాలలో సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా విద్య ఉపాధి పరంగా ఎస్సీ ఎస్టీ బీసీలు ఏ విధంగా నష్టపోతున్నారో ఈ సర్వే తెలుపలేదన్నారు, లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఎన్నికలలో ఇచ్చిన హామీలకు తూతూ మంత్రంగా సర్వే చేపట్టి 85 శాతం ఉన్న బహుజనులకు అన్యాయం చేశారని తెలిపారు, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు 10 శాతం తెచ్చుకున్నారని, ఏడు శాతం ఉన్న జనాభా కు ఈడబ్ల్యూఎస్ 10 శాతం రిజర్వేషన్ ఎట్లా వర్తిస్తాయో ప్రజలు కుట్రను గుర్తించాలన్నారు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు కుల ఉద్యమాలతో పాటు రాజకీయ వాటాలను పెంచే ఉద్యమాలను బలోపేతం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు, త్వరలో ఈ విషయంపై కార్యక్రమాలు మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ అధ్యక్షులు సొంటె శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తుప్పరి కుమార్, నియోజవర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ కొండేటి మహేందర్, ఫరూక్నగర్ మండల అధ్యక్షులు శివగల ఆంజనేయులు, షాద్ నగర్ మున్సిపాలిటీ అధ్యక్షులు నీరటి రాజు తదితరులు పాల్గొన్నారు



# నర్కుడ అమ్మపల్లి ఘనంగా శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు

స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించిన శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్,


ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో

నర్కుడ అమ్మపల్లి శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఈ రోజు బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించబడినాయి. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్, పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో నర్కుడ ఎంపీటీసీ తొంట అశోక్, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కారుకొండ రమేష్, కొత్త రాకేష్, సంపత్, సందీప్, జగదీష్, హరీష్, అభిషేక్, అలాగే పలువురు కార్యకర్తలు పాల్గొని వేడుకను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ వర్గాలు బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయగా, భక్తుల విశేషంగా హాజరయ్యారు.

# మందకృష్ణ మాదిగను మర్యాదపూర్వకంగా కలిసిన

టీ ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు తప్పెట్ల శ్రీరాములు మాదిగ

ప్రజా గొంతుక న్యూస్, (ఫిబ్రవరి 4) సూర్యాపేట:





హైదరాబాదులో ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ని కలిసి పద్మశ్రీ అవార్డు పొందినందుకుగాను మర్యాదపూర్వకంగా మంగళవారం కలిసి బొకే, శాలువాలతో ఘనంగా సన్మానించిన టి. ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు తప్పెట్ల శ్రీరాములు మాదిగ అదేవిధంగా కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ను క సన్మానించారు. ఈ సందర్భంగా తప్పెట్ల శ్రీరాములు మాట్లాడుతూ ఫిబ్రవరి 7వ తారీఖున జరగబోయే సభకు లక్ష డప్పులు వేల గొంతుకలు మాదిగలు మాదిగ ఉపకులాల జాతి ఉద్యమానికి టీ ఎమ్మార్పీఎస్ పూర్తి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి జాతిలో పుట్టిన ప్రతి ఒక్కమాదిగ బిడ్డ,మాదిగ ఉద్యోగులు, మాదిగ విద్యార్థులు, ప్రతి ఒక్కరూ సంకకు డప్పు తగిలించుకుని హైదరాబాద్ నడిబొడ్డు నగరానికి చేరుకుని హైదరాబాద్ నగరం డప్పుల దరువు తో దద్దరిల్లాలని ఈ డప్పులదెబ్బతో రాష్ట్ర ప్రభుత్వానికి మాదిగల సత్తా ఏందో తెలపాలని ఆకాంక్షించారు. ఏబిసిడి వర్గీకరణ కోసం జాతి అభివృద్ధి కోసం ఎంతటికైనా సిద్ధమని సూచించారు. ఈ ఎస్సీ వర్గీకరణ ఉద్యమం కోసం ఎంతోమంది మాదిగల బిడ్డలని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంతిమ యుద్ధంలో మాదిగలదే విజయమని అన్నారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొండగడుపుల సూరయ్య మాదిగ, మాట్లాడుతూ పద్మశ్రీ అవార్డు వచ్చినందుకు కృష్ణమాదిగకి కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ వెంటనే చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి. ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పుట్టల శ్రవణ్ కుమార్ మాదిగ, సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి వల్దాస్ శంకర్ మాదిగ, సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జి బొడ్డు మల్సూర్ మాదిగ, పట్టణ అధ్యక్షులు పిడమర్తి మధు మాదిగ, ఆత్మకూర్ (ఎస్)మండలం ఎమ్మెస్ ఎఫ్ అధ్యక్షులు పంతం లింగయ్య మాదిగ, చివ్వేంల మండల అధ్యక్షులు ఎడవెల్లి రాము మాదిగ, ఆత్మకూర్ (ఎస్)మండల అధ్యక్షులు బొల్లె అశోక్ మాదిగ, ఆత్మకూరు (ఎస్) మండల ఉపాధ్యక్షులు సూరారపు నాగయ్య మాదిగ, పెన్ పహాడ్ మండల ప్రధాన కార్యదర్శి కొండేటి సందీప్ మాదిగ, దున్న దయాకర్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన శాస్త్ర ఫలాలనుసామాన్యప్రజలకుఅందజేయడంలో

మీడియా పాత్ర ఎనలేనిది జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సైన్స్ క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజా గొంతుక న్యూస్, (ఫిబ్రవరి 4) సూర్యాపేట:



విజ్ఞాన శాస్త్ర ఫలాలను సామాన్య ప్రజలకు అందించడానికి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విశేష కృషి చేస్తుందని జనవిజ్ఞాన సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గోళ్ళమూడి రమేష్ బాబు అన్నారు.జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకల్లో భాగంగా జన విజ్ఞాన వేదిక ప్రత్యేకంగా తయారు చేసిన సైన్స్ క్యాలెండర్ ను ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో కలిసి సూర్యపేట జిల్లా కేంద్రంలో రమేష్ బాబు ఆవిష్కరించారు.ప్రఖ్యాత భారతీయ శాస్త్రవేత్తల ఫోటోలు మరియు వారి ఆవిష్కరణలతో కూడిన జై వివి సైన్స్ క్యాలెండర్ ను జిల్లా వ్యాప్తంగా అన్ని యాజమాన్యాలలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు ఉచితంగా అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు.సైన్సు , పర్యావరణ పరిరక్షణ, సమత , సామాజిక న్యాయం, విద్యా, సాంస్కృతిక రంగాలలో పలు విభిన్నమైన కార్యక్రమాలను జనవిజ్ఞాన నేతృత్వంలో జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రతి సందర్భంలో, సమాజాన్ని నిత్యం చైతన్యవంతం చేయడంలో మీడియా మిత్రుల భాగస్వామ్యం వెలకట్టలేనిదని రమేష్ బాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, రిపోర్టర్లు అయితగాని రాంబాబు,బచ్చు పురుషోత్తం,పి, మల్లిఖార్జున్, వేణు, ఉయ్యాల నర్సయ్య,దుర్గం బాలు, తండు వెంకన్న,దోసపాటి అజయ్ లతో పాటు జనవిజ్ఞాన వేదిక సీనియర్ నాయకులు మరం నారాయణరెడ్డి, మహిళా కార్యదర్శి భట్టు సునీత, పల్లె ఝాన్సీ, గిరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




# ఎండి మహమ్మద్ కుటుంబానికి రావుల చంద్రశేఖర్ రెడ్డి చేయూత

ప్రజా గొంతుక పెబ్బేరు:

పెబ్బేరు మున్సిపలు కేంద్రంలో10 వ వార్డుకు చెందిన ఎండి మహమ్మద్ మరణించిన విషయం తెలుసుకొని మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి వారు వారి కుటుంబానికి5000/– రూపాయలు ఆర్థిక సాయం పంపడం జరిగింది. బి ఆర్ ఎస్ పెబ్బేరు పట్టణ అధ్యక్షులు వి. దిలీప్ కుమార్ రెడ్డి, పెబ్బేరు మండల అధ్యక్షులు వనం రాములు యాదవ్, బి ఆర్ ఎస్ నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రే స్వామి, రాజశేఖర్, మాజీ కౌన్సిలర్, సురేష్, అఖిల్, నగదును ఎండి మహమ్మద్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రథసప్తమి పురస్కరించుకొని ట్రినిటి విద్యార్థుల యోగ విన్యాసాలు

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ట్రినిటీ హైస్కూల్లో మంగళవారం రోజున రథసప్తమి పురస్కరించుకొని విద్యార్థులు యోగ విన్యాసాలు సూర్య నమస్కారాలు ప్రదర్శించారు. ట్రినిటీ హైస్కూల్ డైరెక్టర్ కం ప్రిన్సిపాల్ ఉజ్జిని మంజుల మాట్లాడుతూ రథసప్తమి పురస్కరించుకొని విద్యార్థుల చేత యోగ విన్యాసాలు మరియు సూర్య నమస్కారములు చేయడం వలన విద్యార్థులకు ఆరోగ్యంగా మరియు మానసిక ఉల్లాసంగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ కే వి బి కృష్ణారావు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# బీ.ఆర్.ఎస్ పార్టీ శాసనసభ విప్ గా కేపీ వివేకానంద్



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

తెలంగాణ శాసనసభలో బీఆర్ఎస్ పార్టీ విప్‌గా తనను ప్రకటించిన సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ పార్టీ అధినేత రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.అలాగే పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ... నాపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ అధినేత కేసీఆర్ కి, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ బాధ్యతను పూర్తి నిబద్ధతతో పార్టీ ఆదేశాలను పాటిస్తూ.. శాసనసభలో పార్టీ ప్రతిష్టను మరింత పెంచేలా పని చేస్తాను అని పేర్కొన్నారు.అలాగే పార్టీ నాయకత్వం తనకు ఇచ్చిన ఈ అవకాశాన్ని సమర్థవంతంగా వినియోగించుకుని పార్టీ అభివృద్ధికి ప్రజల ఆకాంక్షల నెరవేర్చేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# జన హృదయ నేతకు జన్మదిన శుభాకాంక్షలు

ప్రజాగొంతుక (పాపన్నపేట)



మండల కేంద్రమైన పాపన్నపేట లో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది, ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీలో ఉన్నతమైన పదవిలో కొనసాగాలని పాపన్నపేట కార్యకర్తలు అభిమానులు తమ అభిమానాన్ని చాటారు.

# రైతుగా మారిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోపాల్ రెడ్డి ..

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..



నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం గుర్రంపోడు మండలం పాశం వారి గూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పాశం గోపాల్ రెడ్డి తన వ్యవసాయ క్షేత్రంలో రైతు అవతారంలో ఆకర్షణంగా నిలిచాడు నిత్యం పార్టీ కార్యక్రమాలలో బిజీగా ఉండే గోపాల్ రెడ్డి ఢిల్లీకి రాజైన తల్లికి కొడుకేనని తన భూమిని తాను సాగు చేసుకోవడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందని అన్నారు యువకులంతా తనను ఆదర్శంగా తీసుకోవాలని తీరిక సమయం దొరికినప్పుడల్లా రైతుగా మారాలని సూచించారు.

# ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరగబోయే లక్షల డప్పులు - వేల గొంతుల సాంస్కృతిక ప్రదర్శనను విజయవంతం చేయండి

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి )నాగార్జున సాగర్ నియోజక వర్గం : ఫిబ్రవరి:04




పద్మశ్రీ అవార్డు గ్రహీత మరియు సామాజిక ఉద్యమాల పితామహుడు మంద కృష్ణ మాదిగ ని హైదరాబాద్ లోని ఎస్సీ ఎస్టీ కమీషన్ కార్యాలయంలో ఆధ్వర్యంలో కలిసి శాలువా కప్పి పుష్ప గుచ్ఛం అందజేసి హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది..ముదిగొండ వెంకటేశ్వర్లు ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు

# సామాన్యులకు అందని ద్రాక్షగా కేంద్ర బడ్జెట్

కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం అంకెల గారడీ తో మాయ చేసి చూపించారు

నిర్మల సీతారామన్ బడ్జెట్ పై అసంతృప్తి వ్యక్తం చేసిన వరంగల్ బిఆర్ఎస్ పార్టీ 41వ డివిజన్ ఇన్చార్జి తుమ్మరపల్లి రమేష్

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):



శనివారం పార్లమెంట్లో నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ సామాన్యులకు అందని ద్రాక్షగా ఉందని బిఆర్ఎస్ పార్టీ 41వ డివిజన్ ఇంచార్జి తుమ్మరపల్లి రమేష్ అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మైనార్టీలు,దళితులు,మహిళలు,తమ భద్రతపై ఆందోళన చెందుతున్నారని,బడ్జెట్లో మహిళల భద్రత ఊసే ఎత్తలేదని అన్నారు.ఆంధ్ర బీహార్ కు ప్రకటించిన దాంట్లో తెలంగాణకు 25 శాతం కూడా ప్రకటించలేదన్నారు.వారికి ఎందుకు ఇచ్చారు అని మేము అడగటం లేదు మాకు కూడా న్యాయం చేసి సమానంగా నిధులు ప్రకటించి ఉంటే బాగుండేదని ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణను మరోసారి విస్మరించారని మండిపడ్డారు.రాష్ట్రానికి ఇండియన్ ఐఐఎం,ట్రిపుల్ ఐటీ సంస్థలను కేటాయించాలని ఎప్పటినుంచో అడుగుతున్న ఈ బడ్జెట్ లో కూడా కేటాయించలేదని అన్నారు.జిల్లాకు నవోదయ విద్యాలయం కేటాయించాలన్న మా వినతిని పెడచెవిన పెట్టారని ఆరోపించారు.ఎన్నికలుంటేనే రాష్ట్రాలను పట్టించుకుంటామన్న వైఖరి సరికాదని,మోడీ వన్ నేషన్ వన్ ఎలక్షన్ అంటారు.బడ్జెట్ మొత్తంలో తెలంగాణ ప్రస్తావన లేకపోవడం బాధాకరమన్నారు.రూపాయలు 50 లక్షల 65 వేల కోట్లతో బడ్జెట్ పెట్టినప్పటికీ కేవలం వాళ్ల అధికారంలో ఉన్న కొన్ని రాష్ట్రాలకు మాత్రమే పెద్దపీట వేశారన్నారు.కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ ప్రజలను అంకెల గారడీతో మాయ చేసి చూపించారని,ఆశల పల్లకిలో ఊరేగించి ఉసురుమనిపించారని తుమ్మరపల్లి రమేష్ విమర్శించారు.పేదరికం నుండి 25 కోట్ల మందిని బయట తీసుకొస్తే ఆకలి సూచికలో ప్రపంచంలో 102వ స్థానం నుండి 107 వ స్థానానికి ఎలా దిగజారిందో ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ చెప్పాలని అన్నారు.తగ్గుతున్న తలసరి ఆదాయం దేనికి సంకేతము అర్థం చేసుకోవచ్చన్నారు.దేశంలో 30 కోట్ల మంది యువత నిరాశ నిస్పృహల్లో ఉన్నారని వారి ఉపాధి కోసం ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో చెప్పలేదని,దేశవ్యాప్తంగా దారిద్ర రేఖకు దిగువనున్న కోట్లాదిమంది ప్రజలకు నేటికీ కనీస సౌకర్యాలు కల్పించడంలో బిజెపి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు.పేద ప్రజల కష్టార్జితం ద్వారా సంపాదించిన దేశ సంపదను మోడీ ప్రభుత్వం సంపన్నులకు,కార్పొరేట్లకు,11 సంవత్సరాల పాలనలో పేదల సంక్షేమంపై విద్య వైద్యాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది వేతన జీవులకు సంఘటిత అసంఘటిత కార్మిక వర్గాన్ని తీవ్ర నిరాశ మిగిలింది అన్నారు.ఈ బడ్జెట్ దేశ ప్రజలను నిరాశపరిచిందని,బిజెపి పాలనలో ప్రజాస్వామ్యం ప్రమాదంతో పాటు దేశం దివాలా తీస్తుందని బిఆర్ఎస్ పార్టీ 41వ డివిజన్ ఇన్చార్జి తుమ్మరపల్లి రమేష్ వ్యాఖ్యానించారు.



## “లీగల్ ఫోరం ఫర్ తెలంగాణ”రాష్ట్ర కమిటీ ఎన్నిక

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి /హైదరాబాద్ :-

ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా మంగళవారం లీగల్ ఫోరం ఫర్ తెలంగాణ తెలంగాణ న్యాయ వేదిక రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నూతన రాష్ట్ర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.రాష్ట్ర అధ్యక్షులుగా దూస గౌరీశం,ప్రధాన కార్యదర్శిగా జి.కరణ్, ఉపాధ్యక్షులు నరేష్ కుమార్,సహ కార్యదర్శిగా శ్రవణ్,కోశాధికారిగా జనార్ధన్ లను ఎన్నుకోవడం జరిగింది. కాసీం, మధులను,ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా నియమించారు.ఎన్నిక అనంతరం రాష్ట్ర అధ్యక్షులు దూస.గౌరీశం మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రం అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని, మన హక్కులను కాపాడటానికి, న్యాయం కోసం పోరాడటానికి ‘లీగల్ ఫోరం ఫర్ తెలంగాణ’ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు,న్యాయవాదులు,విద్యార్థి సంఘం నేతలు,పలువురు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## క్షయ నిర్మూలనలోజిల్లా మరో ముందడుగు,జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా బి కే లక్ష్మాపూర్ గ్రామంలో వైద్య శిబిరాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-






అచ్చంపేట నియోజకవర్గంలోని అమ్రాబాద్ మండలం బి కే లక్ష్మాపూర్ గ్రామంలో మంగళవారం జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో ప్రజలకు వైద్య పరీక్షలు, ఎక్స్-రే సేవలు అందించడంతో పాటు, అవసరమైన మందులను పంపిణీ చేస్తున్న విధానాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి జన్మాన్ పథకం కింద వందరోజుల క్షయ నిర్మూలన కార్యక్రమాన్ని డిసెంబర్ 7 నుండి మార్చి 17 వరకు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో 60 సంవత్సరాలు పైబడిన వ్యక్తులు, బీపీ, షుగర్ రోగులు, స్కూల్ విద్యార్థులు, గత ఐదు సంవత్సరాలుగా క్షయ వ్యాధితో బాధపడుతున్న రోగులను గుర్తించి, నిక్షయ్ మొబైల్ వాహనం ద్వారా ఎక్స్-రే పరీక్షలు నిర్వహిస్తున్నట్లు, పాజిటివ్ ఫలితం వచ్చిన వారికి వెంటనే తేమడ టెస్టులు నిర్వహించి, తగిన చికిత్స అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. క్షయ వ్యాధిని నివారించడానికి కొన్ని జాగ్రత్తలు తీసుకోవా లని రోగనిరోధక శక్తిని పెంచే ఆహారం తీసుకోవాలి, పరిశుభ్రమైన వాతావరణంలో ఉండాలి, దగ్గు లేదా తుమ్ము వచ్చినప్పుడు ముఖానికి రుమాలు అడ్డుపెట్టుకోవాలి. ప్రజలు టీబీ వ్యాధిని గూర్చి ఎలాంటి భయాందోళనలు చెందాల్సిన అవసరం లేదని, వైద్య, ఆరోగ్య శాఖతో పాటు జిల్లా టీబీ కంట్రోల్ శాఖ ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తుందని, జిల్లాలో ఎవరైనా రెండు వారాలకు పైగా దగ్గు, జ్వరం వంటి లక్షణాలతో బాధపడితే, వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. క్షయ వ్యాధికి మందులు అందుబాటులో ఉన్నాయి. వైద్యుడు సూచించిన మందులను క్రమం తప్పకుండా తీసుకోవాలి టీబీ వ్యాధికి సమయానికి చికిత్స తీసుకుంటే పూర్తిగా నయం అవుతుందని, ప్రజలు ఆత్మస్థైర్యంతో ఉండాలని కలెక్టర్ భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో తారా సింగ్, అమ్రాబాద్ తహసిల్దార్ శైలేంద్ర, ప్రోగ్రాం ఆఫీసర్ రాజశేఖర్ పంచాయతీ కార్యదర్శి రమ్య, వైద్య సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యేను మర్యాదపూర్వంకంగా కలిసిన మైనార్టీ నాయకులు.

ప్రజాగొంతుక న్యూస్ ఫిబ్రవరి 04,కొండమల్లేపల్లి

దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రామవత్ రవీంద్ర కుమార్ నీ కొండమల్లేపల్లి మైనార్టీ యువత మర్యాదపూర్వకంగా పట్టణంలోని ఫంక్షన్లో కలిశారు. పార్టీ సిటి కథలపై వారితో మాట్లాడినట్టు తెలిపారు ఆపద వస్తే కార్యకర్తలకు అండగా ఉంటానని కార్యకర్తలకు హామీ ఇచ్చారు కార్యకర్తలు గ్రామస్థాయి నుండి పార్టీని పటిష్టం చేయాలని రాబోయే స్థానిక ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని అన్నారు. కార్యకర్తలపై అక్రమ కేసులు పెడితే సహించేది లేదని అన్నారు. కార్యక్రమంలో మైనారిటీ నాయకులు సయ్యద్ హాబిబ్, ఎండి ఆసిఫ్, రామావత్ అభిషేక్ నాయక్, సయ్యద్ సయ్యద్, సయ్యద్ నదీమ్, పీటర్,శివ, నాని, ఎండి ఆసిఫ్, మనీ, కార్తిక్, ఇమ్రాన్, పాండు, తదితరులు పాల్గొన్నారు





## చిన్నపిల్లల ప్రాణాలతో చెలగాటమాడుతున్న చిప్స్

సమాచార హక్కు చట్టం వరంగల్ జిల్లా కన్వీనర్ సంగీ నాగేందర్

ప్రజాగొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నాగేందర్)





వివిధ రకాల పేర్లతో నాణ్యతలేని చిప్స్ ప్యాకెట్స్ దందా అడ్డూఅదుపు లేకుండా యథేచ్ఛగా కొనసాగుతుంది.కిరాణా షాపుల్లో కొత్త కొత్త పేర్లతో నాణ్యతలేని చిప్స్ ప్యాకెట్స్ అమ్ముతూ చిన్నపిల్లల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని మండల ప్రజలు వాపోతున్నారు.ధనార్జనే ధ్యేయంగా హెరీల్ సెల్ వ్యాపారస్తులు ప్రతి గ్రామగ్రామాన ప్రైవేటు వాహనాలలో రవాణా చేస్తూ కిరాణా దుకాణదారులకు ఎటువంటి తయారీ తేదీలు లేకుండా,కంపెనీ అడ్రస్ లేని చిప్స్ ప్యాకెట్స్ అమ్ముతూ అమాయక ప్రజలకు అంటగడుతున్నారనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి.ధనార్జనే ధ్యేయంగా హెరీల్ సెల్ వ్యాపారస్తులు నాణ్యతలేని చిప్స్ ప్యాకెట్స్ అమ్ముతూ ప్రజల ఆరోగ్యంతో మాకేంటి ? మాకు మా దందా నడవాలి,డబ్బు కావాలి అన్నట్లు ఉంది వారి వ్యవహార శైలి.వివిధ రకాల పేర్లతో నాణ్యతలేని చిప్స్ ప్యాకెట్స్ తిని చిన్న పిల్లలు అనారోగ్యానికి గురవుతున్నా ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేయరా అని ప్రజలు వాపోతున్నారు.నాణ్యత లేని చిప్స్ ప్యాకెట్స్ దందా అధికారులకు తెలిసే జరుగుతుందా లేదా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారా అని,నాణ్యతలేని చిప్స్ ప్యాకెట్స్ ను నియంత్రించాలని వివిధ గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు.ఈ విషయమై ఫుడ్ ఇన్స్పెక్టర్ వాసురామ్ ను సంప్రదించగా ఆయన అందుబాటులో లేరు.

## ఏడుపాయలదుర్గామాతను దర్శించుకున్న రంగారెడ్డి జిల్లా సివిల్ జడ్జ్ దంపతులు

ప్రజాగొంతుక(పాపన్నపేట)

సోమవారం సోమవారం రోజు %జశ్రీశ్రీ% చీఫ్ జుడేషియల్ మెజిస్ట్రేట్ కం సీనియర్ సివిల్ జడ్జ్ఇబ్రహీంపట్నం కోర్టు రంగారెడ్డి జిల్లా గౌరవ రీటాలాల్ దంపతులు శ్రీ ఏడుపాయల వన దుర్గ భవాని అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది వీరికి ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు వీరికి ఆలయ సిబ్బందిఘనంగా సత్కరించారు వీరి వెంట దేవస్థానం సిబ్బంది మరియు పోలీసు సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





# విద్యార్థుల హాజరు శాతం పెంచేలా చర్యలు చేపట్టాలి.

ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ చూపాలి, ప్రాథమిక పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన,జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



అచ్చంపేట నియోజకవర్గంలోని అమ్రాబాద్ మండలం బి.కే లక్ష్మాపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి పాఠశాల విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరీక్షించారు. పాఠశాలలో మొత్తం ఎంతమంది విద్యార్థులు ఉన్నారని, ప్రతిరోజు ఎంతమంది విద్యార్థులు పాఠశాలకు హాజరవుతున్నారు అని ఉపాధ్యాయులను ప్రశ్నించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, ప్రభుత్వం మెనూ ప్రకారం ప్రతిరోజు భోజనం అందించాలని, ఉపాధ్యాయులను ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల హాజరు శాతం పెంచేలా, విద్యార్థులందరూ పాఠశాలకు వచ్చే విధంగా ఉపాధ్యాయులు చర్యలు చేపట్టాలని, విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి విద్యార్థులందరూ పాఠశాలకు హాజరయ్యేలా వారిని ప్రోత్సహించాలని తెలిపినారు. ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ప్రాథమిక పరిక్రియలు, భాష నైపుణ్యాలను పెంపొందేలా చూడాలన్నారు. పాఠశాల లోని కిచెన్ పరిసరాలను, స్టోర్ రూమ్ను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని, విద్యార్థులకు తయారుచేసిన మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలిస్తూ, విద్యార్థులకు సరిపడా ఆహారాన్ని అందించాలని, విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించే మహిళా సంఘాలకు మాత్రమే అవకాశం కల్పించాలని నాణ్యమైన గుడ్లను అందించాలన్నారు. విద్యార్థుల సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేస్తూ విద్యార్థుల ఎదుగుదల కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. విద్యార్థులందరూ ఉపాధ్యాయుల సలహాలు పాటించి మంచిగా చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు.కలెక్టర్ వెంట అమ్రాబాద్ తహసిల్దార్ శైలేంద్ర, పంచాయతీ సెక్రెటరీ రమ్య, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# బిబిసికి వారబంధి లేకుండా నీటని విడుదల చేయాలి.

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి మంద అశోక్



-సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు బోనకల్: బిబిసి కాలువకు వారబంధి లేకుండా నీటిని విడుదల చేయాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని ఐదు మైనర్ కాలువలను సిపిఐ బృందంతో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ.. వారబంధితో బిబిసి కాలువ నుండి ఆళ్లపాడు, నారాయణపురం, కలకోట, ముష్టికుంట్ల, చిరునోముల మైనర్ కాలువల చివరి భూములలో సాగు చేస్తున్న మొక్కజొన్న పంటలకు నీరు అందక ఎండిపోతున్నాయని అన్నారు. మొక్కజొన్న వంట కంకి సమయంలో నీరు అందకపోవడంతో దిగుబడి తగ్గిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వారబంధిలో నీరు విడుదల చేసి, నిలిపివేసి సరికి కనీసం మైనరాకాలువలోకి నీరు రానీ పరిస్థితి నెలకొనందని అన్నారు. గత పంట పత్తిసాగు సమయంలో నీరు అందక పూత, కాయ తగ్గి రైతులకు నష్టంవాటిల్లిందని అన్నారు. మైనర్ కాలువ సమీపంలో ఎక్కువశాతం కౌలురైతులే ఉన్నారని, కౌలు, పెట్టుబడి, ఎరువులు, పురుగుమందుల ధరల పెరిగి ఇప్పటికే అప్పులో ఉన్నారని అన్నారు. పంటలు ఎండితే కౌలు రైతులకు ఆత్మహత్య శరణ్యమని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నీరు అందక రైతులు నష్టపోతే ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు క్షేత్ర స్థాయిలో వచ్చి రైతు సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్, నాయకులు గుంపుల జయరాజు, కాంగ్రెస్ నాయకులు పారా వెంకటమోహన్రావు, షేక్ దస్తగిరి, టిడిపి నాయకులు గొల్లపల్లి కృష్ణారావు, రైతులు కాలసాని నాగేశ్వరరావు, పారా శ్రీనివాసరావు, పారా నారాయణరావు, మరీదు రామారావు, అల్లిక శ్రీనివాసరావు, మరీదు ఉపేంద్ర, గాలి రాము తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ బోల్తా ప్రమాద బాధితులను పరామర్శించిన బీపీ నాయక్

ప్రజా గొంతుక న్యూస్ బోనకల్ ప్రతినిధి మంద అశోక్



ఇది ఘోర దుర్ఘటన, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థన: బీపీ నాయక్ఇటీవల బోనకల్ మండల కేంద్రంలోప్రమాదవశాస్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో యార్లగడ్డ వరమ్మ మరణించడం అత్యంత బాధాకరం. అట్లాగే ఈ ప్రమాదంలో గాయపడి జీవచ్ఛవంలా పడి తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న క్షతగాత్రులను కాంగ్రెస్ యువ నాయకులు బీపీ నాయక్ నాడు ఢిల్లీ పర్యటన నుండి నేరుగా ఖమ్మంలోని పలు హాస్పిటల్స్ కి వెళ్లి పరామర్శించి, వారి ప్రస్తుత పరిస్థితి మరియు వారికి జరుగుతున్న వైద్యం గురించి ఆరా తీసారు. ప్రమాద తీవ్రత అధికంగా ఉన్నవారిని మెరుగైన వైద్యం అందించాలని వైద్య అధికారులకు కోరారు. నాడు జరిగిన క్షతగాత్రుల న్యాయ సమీక్షలలో పాల్గొన్నారు. మృతురాలి కుటుంబానికి, క్షతగాత్రులందరికి న్యాయం జరిగేలా కృషి చేస్తామని, అన్ని విధాలుగా వారి కుటుంబాలను ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.

# కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాల 4 కోడ్లో ను రద్దు చేయాలి-ఏఐటీయూసీ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కు రాజు గౌడ్ డిమాండ్

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి/(నవీన్):




దేశ కార్మికులు దశాబ్దాల పాటు పోరాడి తెచ్చుకున్న చట్టాలు ఈనాటికి కేంద్ర బిజెపి ప్రభుత్వం 4 కోడలుగా తీసుకువచ్చి వాటిని అమలుపరిచే విధంగా ఏప్రిల్ ఒకటి నుంచి అమలు చేయడానికి ఈరోజు బిల్లు ప్రవేశపెట్టింది దీనిని పూర్తిగా వ్యతిరేకిస్తూ తెలంగాణ మొత్తం కార్మికులు రేపు అనగా ఫిబ్రవరి 5వ తారీఖు నాడు జిల్లా కేంద్రాల్లో హనుమకొండ కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టనున్నారు.. ఇందులో భాగంగా కార్మికులు సమ్మె చేసే హక్కు కోల్పోవడం కార్మికులు జీతాలు పెంచమని హక్కును కోల్పోతాయి పారిశ్రామికులకు బడా కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా ఈ కేంద్రం ఈ చట్టాలు తెచ్చింది కార్మికులు మరియు ఉద్యోగులకు 8 గంటల నుండి మళ్లీ 12 గంటలు పని చేసే విధంగా కార్మికులు ఏజమాన్యం ఒత్తిడి ఉంటుంది ఎప్పుడు పడితే అప్పుడు కార్మికులను తమ విధులను చల్లి తీసేసే యజమాన్యంకి అవకాశం ఉంటుంది సంఘాలు కూడా నిర్మాణానికి రాకుండా ఇవి కేంద్రం కేవలం పని చేసే విధంగానే రోజు వారి కూలీలాగా ప్రభుత్వం చట్టాలను తీసుకొచ్చింది. రైతులకు తమ యొక్క భూములలో ఉన్నటువంటి హక్కును కూడా కోల్పోయి జాతీయ రహదారులైతే మీరు ట్రాక్టైతేనేమి జిల్లా మండల కేంద్రాలలో రహదారులైతేనేమి వారు ఇష్టం వచ్చినట్టుగా భూమిని తీసుకోవడం జరుగుతుంది రైతుకు ఎలాంటి భూమిని విలువను బట్టి పరిహారం చెల్లించకుండానే కేంద్ర ప్రభుత్వం రైతుల నుండి భూములు లాక్కునే విధంగా యొక్క చట్టాలను తీసుకొచ్చింది కాబట్టి, చట్టాలను నిరసిస్తూ కేంద్రం ఈ నాలుగు కోడ్లను రద్దుచేసి రైతు వ్యతిరేక కార్మిక చట్టాలను పూర్తిగా వెనక్కు తీసుకునే వరకు కార్మికులు ,కర్షకులు రైతులు కార్మిక సంఘాలుగా ఏర్పడి రేపు ఢిల్లీని తలెత్తిన విధంగా ఈ యొక్క పోరాటాలు జరుగుతాయని చెప్పేసి తెలియజేస్తున్నాం.. కావున ఫిబ్రవరి 5 అనగా రేపు జరిగే హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఉదయం 10 గంటలకు నిరసన కార్యక్రమం ఉంటది కావున కార్మికులు సంఘటిత, అసంఘటిత కార్మికులు, రైతులు, ఉపాధి హామీ కార్మికులు , ఆటో కార్మికులు బీడీ కార్మికులు , ఉద్యోగులు ,భవన నిర్మాణ కార్మికులు, మున్సిపాలిటీ కార్మికులు, గ్రామపంచాయతీ కార్మికులు, ప్రతి ఒక్క రంగం నుండి దాదాపుగా ఒక 100 మందికి తగ్గకుండా హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం నిరసన కార్యక్రమం విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాను.. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా ఏఐటీయూసీ అధ్యక్షులు వేల్పుల సారంగపాణి , సహాయ కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా, బత్తిని సదానందం, ఆదరి రమేష్, గుంటి రాజేందర్ ,ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కరాటే లో సత్తా చాటిన బ్రిలియంట్ ఆడోనై హై స్కూల్ విద్యార్థులు

ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో



వరల్డ్ నకయమ షోటో ఖన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఛాంపియన్షిప్ కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో అమర్ సింగ్ మాస్టర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కరాటే పోటీలలో షాపూర్ బ్రిలియంట్ అడోనయ్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. కటావిభాగంలో రేశ్వంత్ సాయి చరణ్. శ్రీ వర్ధన్. దీక్షిత. భీమేశ్వర్ గోల్డ్ మెడల్ సాధించారు. శృతి. మహిధర్. మధులేక. సాయిచరణ్. సిల్వర్ మెడల్ సాధించారు. మణికంఠ. కీర్తన. శ్రీవల్యా. అక్షయ. గోపీధర్ బ్రౌన్స్ మెడల్ సాధించినారు. గెలిచిన విద్యార్థిని విద్యార్థులకు మెడల్స్ సర్టిఫికెట్స్ అండ్ గ్లోవ్స్ అంతర్జాతీయ క్రీడాకారిణి సింధు తపస్వి మేడం సత్య శంకర్ మాస్టర్ టోర్నమెంట్ ఆర్గనైజర్ అమర్ సింగ్ మాస్టర్ రా అందజేశారు. గెలిచిన విద్యార్థినీ విద్యార్థులను షాపూర్ బ్రిలియంట్ అడోనై హై స్కూల్ డైరెక్టర్ సాల్మన్ రాజ్ సార్ స్కూల్ ప్రిన్సిపాల్ నెన్సీ మేడం అభినందించారు. డైరెక్టర్ సాల్మన్ రాజ్ సార్ మాట్లాడుతూ.. చదువుతోపాటు కరాటే ప్రతి ఒక్కరు నేర్చుకోవాలని అన్నారు. కరాటే మూలంగా చాలా లాభాలు ఉన్నాయి అన్నారు. శారీరకంగా మానసికంగా ఎంతో దోహదపడుతుంది అన్నారు. ఆపద సమయంలో కరాటే మనకు చాలా అవసరం అని అన్నారు.ఇంకా ముందు ముందు నేషనల్ ఇంటర్నేషనల్ కూడా పార్టిసిపల్ చేసి స్కూల్ కి మరియు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని విద్యార్థిని విద్యార్థులను అండ్ కరాటే మాస్టర్ని అభినందించారు.

# పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించకపోతే తీవ్ర పోరాటం చేస్తాం

భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి హెచ్చరిక ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో



కామారెడ్డి జిల్లా నసుల్లాబాద్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ ఆధ్వర్యంలో వినూత్న నిరసన కార్యక్రమం చేపట్టారు. కళ్లకు నల్లగంతులు కట్టుకొని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి, పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించకపోతే సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఇంటి బాట పట్టిస్తామని హెచ్చరించారు.వికలాంగుల ప్రధాన డిమాండ్లు.పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ కల్పించాలి. వికలాంగుల పెన్షన్ రూ. 6000కి పెంచాలని కాంగ్రెస్ హామీ ఇచ్చినా నేటివరకు అమలు చేయలేదు. ఆర్టీసి లో 100% ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలి. వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాలు భర్తీ చేయాలి.వికలాంగుల అట్రాసిటీ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి.”సకలాంగుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన ప్రజాప్రతినిధులు, వికలాంగుల హక్కుల కోసం చట్టసభల్లో చర్చించకుండా విస్మరిస్తున్నారు,” అని గిద్దె రాజేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో వికలాంగులకు పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్ కల్పించినట్లుగానే తెలంగాణలో కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు.“వికలాంగుల హక్కులను నిర్లక్ష్యం చేస్తూ, రిజర్వేషన్ కల్పించకుండా పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తే, రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఇంటి బాట పట్టించడమే మా లక్ష్యం” అని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళనలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు జాదవ్ పండరి, ఉపాధ్యక్షుడు లకావత్ మోహన్, నసుల్లాబాద్ మండల అధ్యక్షుడు ఓండ్ల భాస్కర్, రాథోడ్ కవిత, బీర్కూర్ మండల అధ్యక్షుడు ముఖీం ఆలసింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కల్పన లక్ష్యాలను మెరుగుపరుచుకోవాలి

జిల్లాకలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి)



మంగళవారం మెదక్ మండలములో బాలానగర్ ఏరియా నందు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జీవాల పెంపకంలో బ్రీడింగ్ ఫారానికి సంబంధించి షెడ్ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు .ఈ సందర్భంగా కలెక్టర్ ఈ యూనిట్ పెట్టడం ద్వారా రైతుకు ఆర్థిక అభివృద్ధి చేకూరే లాభనష్టాలను, వ్యాపార లావాదేవీలను స్వయంగా బి వీణ మహిళా రైతును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.జీవాల పెంపకంలో బ్రీడింగ్ ఫారానికి మొదటి దశలో ఉన్న షెడ్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసుకుని యూనిట్ ప్రారంభించడానికి సిద్ధంగా ఉండాలన్నారు.ఒక కోటి రూపాయల వ్యయంతో ఈ యూనిట్ ప్రారంభించాల్సి ఉండగా. ఇందులో లబ్ధిదారిన వాటా 10 లక్షల కాగా, బ్యాంకు రుణం 40 లక్షలు ఉంటుందని చెప్పారు. యూనిట్ సబ్సిడీ 50 లక్షల లభిస్తుంది అన్నారు. 500 గొర్రెలు లేదా మేకలు 35 పొట్టేళ్లు లేదా మేక పోతులతో కూడిన బ్రీడింగ్ ఫారం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. వారికి ‘నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ స్కీమ్’ ఎంటర్ప్రెన్యూర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం కింద కేంద్ర ప్రభుత్వం రుణ సదుపాయం కల్పించిందన్నారు.ఔత్సాహకులు. వీరు జీవాల (గొర్రెలు, మేకలు) పెంపకంలో అనుభవం కలిగి ఉండాలన్నారు. త్వరితగతిన యూనిట్ ప్రారంభించి ఆర్థిక అభివృద్ధి దిశగా ముందుకు పోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ఎస్ వెంకటయ్య, డాక్టర్లు లక్ష్మణ్, వినోద్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ ప్రతిపేదమధ్యతరగతికుటుంబాలకలల బడ్జెట్

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి



వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అన్నివర్గాల ప్రజలకు వారి సమస్యలు పరిష్కరించేలా ఈ బడ్జెట్ప్రజలలో కాంగ్రెస్ పై వచ్చిన వ్యతిరేకతను కప్పిపుచ్చుకోవడానికి కొత్త నాటకానికి తరలేపిన కాంగ్రెస్ పార్టీ మధ్యతరగతి ప్రజలకు ఉద్యోగులకు ప్రధాని మోదీ నాయకత్వంలో రూపొందించిన బడ్జెట్ 2025 26 లో ?12 లక్షల రూపాయల వార్షిక ఆదాయం పై పన్ను రద్దు చేస్తూ ప్రకటించినందుకు బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంటా రవి కుమార్ , జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి , సూచనల మేరకు నెక్కొండ మండల కేంద్రంలో మండల అధ్యక్షులు నాయిని అనూష అశోక్, మండల బిజెపి సీనియర్ నాయకులు అంబేద్కర్ సెంటర్ వద్ద మనదేశ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు మండల అధ్యక్షులు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలలో కాంగ్రెస్ పై వచ్చిన వ్యతిరేకతను కప్పిపుచ్చు కోవడానికి కొత్త నాటకానికి తెర లేపిందని కాంగ్రెస్ పార్టీ పై ధ్వజం మెత్తారుఈ దేశాన్ని ఎక్కువ కాలం పాలించింది కాంగ్రెస్ పార్టీ అని ఆ పార్టీ నాయకులు బడ్జెట్ మీద కనీస అవగాహన లేకుండా మాట్లాడడం సరికాదని ఇన్ని సంవత్సరాలు పాలన చేసిన కాంగ్రెస్ పార్టీకి దేశ బడ్జెట్ రాష్ట్రాల వారీగా ఉండదు అని లేకపోవడం చాలా బాధాకరం దేశ ప్రజల కుటుంబాల సమగ్ర అభివృద్ధి కోసం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పనిచేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ 70 ఏండ్లు అధికారంలో చేయలేని పనులు నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం చేస్తుంది అనే అక్కసుతో కాంగ్రెస్ నాయకులు బిజెపి పై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కాంగ్రెస్ పార్టీ ఖజన ఖాళీ అయిందని ఈ రోజు కొత్త వేషంతో రోడ్ల మీదకు వచ్చారని బిఆర్ఎస్ పాలనను ప్రజలు తిరస్కరించి, మళ్లీ వద్దు అనుకొని గతి లేక కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే ఒక్క ఏడాదిలోనే కాంగ్రెస్ పని అయిపోయిందని ఇక రానున్న స్థానిక ఎన్నికల్లో బీజేపీని ఎన్నుకోని బిజెపిని అధికారంలోకి తేవడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల సీనియర్ నాయకులు దామరచర్ల రామారావు ,శ్రీరంగం శ్రీనివాస్, తాళ్లూరి లక్ష్మయ్య ,పింగిలి మోహన్ రెడ్డి, శ్రీరంగం సంపత్, రాంపల్లి రాజగోపాల్ ,కాసు మల్లికార్జున్ ,లౌడియా శ్రీనివాస్, సుదానపు సారయ్య, సూత్రపు శ్రీనివాస్, గుగులోతు నరేష్, బొమ్మన పెల్లి జయప్రకాష్, దొనికె అశోక్ ,వీరస్వామి భానోత్ వెంకన్న, కుడికాల సుధీర్, సొల్లేటి రాజు తదితరులు పాల్గొన్నారు

## బీసీ జేఏసీ ఆధ్వర్యంలో

జానారెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం ప్రజా గొంతుక న్యూస్, (ఫిబ్రవరి 4) సూర్యాపేట:



బీసీలని రాజకీయంగా, సామాజికంగా అనగదొక్కటానికే బీసీల జనాభాను తక్కువగా చేసి చెబుతున్నారని,దానికి అంతర్గతంగా జానారెడ్డి కుట్రలు పన్నుతున్నారని ఆరోపిస్తూ సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్లో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం జానారెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. 2014లో కేసీఆర్ ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేతో పోల్చితే 2024 లో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన బీసీ కులగణన సర్వేలో 21 లక్షల మంది బీసీ జనాభాను తగ్గించడం కాకుండా 16 లక్షల మంది ఓసి జనాభా పెరిగినట్లుగా కుట్ర పూరితంగా తప్పుడు లెక్కలు చూపారని, ఈ కుట్రలో జానారెడ్డి హస్తం ఉందని బీసీ జేఏసీ నాయకులు ఆరోపించారు.తక్షణమే తప్పుల తడకగా ఉన్న ఈ సర్వేను రద్దుచేసి మళ్లీ పూర్తి స్థాయి లో సర్వే ను నిర్వహించాలని తద్వారా బీసీలకు న్యాయంగా దక్కాల్సిన వాటా రాజకీయంగా సామాజికంగా దక్కేవరకు బీసీ జేఏసీ పోరాడుతుందని బీసీ జెఏసి నాయకులు అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కుంభం నాగరాజు, చాంద్ పాషా,వల్లాల సైదులు యాదవ్, మీర్ అక్బర్, ఆవుల అంజయ్య యాదవ్,సూపర్ సైదులు,చింతకాయల జానయ్య,బడుగులు నాగార్జున, అవుదొడ్డి శ్రీకాంత్,గుంటూరు విజయ్,గణేష్, ఉప్పునూతల కోటేష్,అన్వేష్,సేవ్య నాయక్,సుమన్,బీసీ సంఘాల నాయకులు మహిళలు, పాల్గొన్నారు.

## నర్సాపురం కాంప్లెక్స్ పరిధిలో ఎఫ్ ఎల్ ఎన్ బాలమేళ

ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం:



నర్సాపురం జడ్పీహెచ్ఎస్ కాంప్లెక్స్ పరిధిలో ఎస్ ఎల్ ఎన్ బాలమేళా సంబరాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. కాంప్లెక్స్ పరిధిలోని మొత్తం 24 పాఠశాలలో బాలమేళా సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారాంపురం ప్రాథమిక పాఠశాలలో బాలమేల సంబరాలను కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బెక్కంటి శ్రీనివాసరావు రిబ్బన్ కట్ చేసి లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలో తెలుగు, ఇంగ్లీష్, గణితం లో ఒకటి నుండి ఐదు తరగతుల విద్యార్థుల్లో తరగతి వారీగా కనీస అభ్యసన సామర్థ్యాలను సాధించాలనే లక్ష్యంతో ఈ ప్రణాళిక గత మూడు నెలలుగా పాఠశాల స్థాయిలో అమలు చేసి, నేడు పాఠశాల స్థాయి బాలమేళాను ఘనంగా నిర్వహిస్తున్నట్లు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు బెక్కంటి శ్రీనివాస్ రావు తెలిపారు.నరసాపురం కాంప్లెక్స్ పరిధిలోని 24 పాఠశాలలో ఒక పాఠశాలను ఉత్తమ పాఠశాలగా ఎంపిక చేసి ఆ పాఠశాలను కాంప్లెక్స్ పరిధిలోని ఉత్తమ పాఠశాలగా ప్రకటించి అవార్డు ప్రధానం చేస్తామని తెలిపారు. ఈ విధంగా ఎంపికైన పాఠశాలను జిల్లా స్థాయిలో నిర్వహించే బాలమేళా కు పంపి అక్కడ ఎంపికైన జిల్లా ఉత్తమ పాఠశాలకు జిల్లా కలెక్టర్ చైర్మన్ మీదుగా అవార్డు అందించనున్నట్లుగా ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉత్తమ పాఠశాల ఎంపిక పరిశీలకులుగా కారంపొడి దశంబాబు ఆధ్వర్యంలో చిగురుమళ్ళ శ్రీనివాస్, బి. శ్రీనివాస్, ఆశాలత, కిషన్ బృందం కాంప్లెక్స్ పరిధిలోని 24 పాఠశాలలను సందర్శించి నివేదికను తయారు చేయగా, బాలబేళా కార్యక్రమ పరిశీలకులుగా సూది రెడ్డి నాగిరెడ్డి ఆది లక్ష్మమ్మ మెమోరియల్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు చిలకమర్రి శ్రీనివాసరావు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుల బృందములో స్ట్రాంగ్ టీచర్ గా వ్యవహరించారు.

## నేడు లెఫ్ట్ పార్టీల ఆధ్వర్యంలో జరుగు నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోర్టులను తక్షణమే రద్దు చేయాలి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు నరాటి ప్రసాద్

ప్రజా గొంతుక ఫిబ్రవరి 4 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి



ములకలపల్లి మండలంలో బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోర్టులను తక్షణమే రద్దు చేయాలని దేశ వ్యాప్తంగా నేడు జరుగు నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగింది.మోడీ కార్పరేట్ విధానం వలన దేశంలో కార్మిక కర్షకులు తీవ్రంగా ఇబ్బందులు గురు అవుతున్నారు అని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు నరాటి ప్రసాద్ అన్నారు,మంగళవారం ములకలపల్లి లో సిపిఐ,సిపిఎం,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పార్టీ ల సంయుక్త సమావేశం లో లెఫ్ట్ పార్టీ నాయకులు ఎండీ యూసుఫ్,పోతుగంటి లక్ష్మణ్,ఊకంటి రవి,తో కలిసి ప్రసాద్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం 10 ఏళ్ల కాలంలో కార్పరేట్ శక్తులను ప్రోత్సాహం కల్పిస్తూ రైతు లకు అన్యాయం చేస్తూ చట్టాలను మార్చుతూ మార్కెట్ సఫోర్ట్ ప్రైస్ ఇవ్వకుండా నడ్డి విరుస్తున్నారు అని అన్నారు,రైతులకు ఒక్క రూపాయి అప్పు మాఫీ చేయని మోడీ ప్రభుత్వం కార్పొరేట్ కంపినీలకు లక్షల కోట్ల రూపాయలు మాఫీ చేస్తూ ఆదాని అంబానీలకు మోడీ ప్రభుత్వం ఊడిగం చేస్తుంది అని అన్నారు.కార్మిక చట్టాలు మార్పులు చేసి బహుళజాతి కంపెనీలలో కార్మికులశ్రమను దోచుకుంటుందని ఆరోపించారు.తక్షణమే మోడీ తెచ్చిన నల్ల చట్టాలను కార్మికులకు,రైతులకు మేలు చేసేలా చట్టాలను మార్పు చెయ్యాలి అని కోరుతూ నేడు జరుగు నిరశన కార్యక్రమం లో లెఫ్ట్ అనుబంధం ప్రజా సంఘాలు పాల్గొనాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమం లో లెఫ్ట్ నాయకులు కోర్సా రామకృష్ణ,గౌరీ నాగేశ్వరరావు,నిమ్మల మధు,నకిరికంటి నాగేశ్వరావు,మాలోత్ రవీందర్,హర్నాద్ తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ మెడికల్ కళాశాలను ఆకస్మికంగా తనికి చేసిన కలెక్టర్ రాహుల్ రాజ్

ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి)



మెదక్ , పిల్లి కోటాల్ లోని ప్రభుత్వ మెడికల్ కళాశాలను కలెక్టర్ రాహుల్ రాజ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వైద్య విద్యార్థుల తో వారి విద్య భోదన వివరాలను అడిగి తెలుసుకున్నారు. మెడికల్ కళాశాల క్యాంటీన్ నిర్వహణ, ల్యాబ్ నిర్వహణ, హాస్టల్ వసతుల గురించి ప్రిన్సిపాల్ %ణతీ%. రవీంద్ర కుమార్ కలెక్టర్ కు వివరించారు. విద్యార్థులకు ఏవిదమైన ఇబ్బందులు లేకుండా అన్నీ ఆదునిక సౌకర్యాలతో విద్య భోదన చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట వైస్ ప్రిన్సిపాల్ %ణతీ%. జయ , సూపరిండెంట్ శివదయాళ్ విద్యార్థిని, విద్యార్థులు బోధన సిబ్బంది పాల్గొన్నారు.

## దుకాణాలలో కొలతలు తునికల అధికారుల తనిఖీలు

:-సింగోటం జాతరలో తనిఖీ చేసిన అధికారులు :-వ్యాపారస్తులకు అవగాహన కల్పించిన సిసిఆర్ సంస్థ సభ్యులు చారకొండ బాబు,

ప్రజా గొంతుక న్యూస్/చిన్నంబావి ప్రతినిధి/ఫిబ్రవరి 04:-

నాగర్ కర్నూలు జిల్లా కొల్లాపూర్ మండల పరిధిలోని సింగోటం గ్రామంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం శ్రీ శ్రీ సింగోటం లక్ష్మీనరసింహస్వామి జాతర మహోత్సవం సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కొలతల తూనికల జిల్లా అధికారులు సింగోటం జాతరలో తినుబండారాల, స్వీట్ దుకాణాలలో తనిఖీలు చేయడం జరిగింది. నాగర్ కర్నూల్ జిల్లా కొలుతల తూనికల జిల్లా అధికారులతో పాటు కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ సంస్థ ఫౌండర్ చైర్మన్ మంచి కట్ల అనిల్ కుమార్, ఆదేశానుసారం, సి సి ఆర్ సంస్థ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా సెక్రటరీ చారకొండ బాబు, ఈ తనిఖీల్లో అధికారులతో పాటు పాల్గొనడం జరిగింది. ఈ తనిఖీలలో స్వీటు దుకాణాలలో నెంబరు బాట్లు లేకపోవడంతో, తక్కువ తూకముతో వ్యాపారం చేస్తున్న వ్యాపారస్తులకు అపరాధ రుసుము వేస్తూ ఏడు మంది వ్యాపారస్తులపై కేసులు నమోదు చేస్తూ ఏడు వేల రూపాయలు చలానా విధించడం జరిగింది. అదేవిధంగా కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ సంస్థ సభ్యులు చారకొండ బాబు, వ్యాపారస్తులకు అవగాహన కల్పించడం జరిగింది. వ్యాపారస్తులు ఎవరు కూడా తక్కువ తూకంతో తక్కువ బాట్లతో వ్యాపారం చేయకూడదని అధికారులు, సోషల్ వర్కర్లు, వ్యాపారస్తులకు అవగాహన కల్పించడం జరిగింది. మళ్లీ ఇలాంటి సంఘటనలు పునరావృతం చేయకూడదు అని వ్యాపారస్తులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా కొలతలు తూనికల జిల్లా అధికారులు, కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా సభ్యులు చారకొండ బాబు, వ్యాపారస్తులు ప్రజలు పాల్గొన్నారు.



## ముందస్తుగా అరెస్టులు చేసిన ఉప్పల్ మాల సంఘం నేతలు

ప్రజా గొంతుక ప్రతినిధి ఉప్పల్ నియోజకవర్గం 4 ఫిబ్రవరి 2025

రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీల చర్చించే ఉద్దేశంతో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలల అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం పిలుపు మేరకు ముందస్తుగా అరెస్టు చేసి ఉప్పల్ పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది.. అరెస్టు చేసిన వారిలో ఉప్పల్ నియోజకవర్గ మాల సంఘాల ఇంచార్జ్ మాస శేఖర(%జీూజ%), ఉప్పల్ మాల సంఘాల కో కన్వీనర్ బింగి శ్రీనివాస్, చిల్కానగర్ మాల సంఘం గౌరవ అధ్యక్షులు డి పురుషోత్తం, మాల సంఘం సలహాదారుడు వడ్డేపల్లి వెంకటేష్, తదితరులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు . ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ చిత్తశుద్ధి ఉంటే పార్లమెంట్లో వర్గీకరణ బిల్లు పెట్టించి ఆమోదింప చేసుకోవాలని హితవు చేశారు..

# గ్రామపంచాయతీ వార్డు వారి ఓటరు జాబితాపై వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులకు అవగాహన.జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి)



మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో అదనపు కలెక్టర్ నగేష్ , జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య తో కలిసిగ్రామపంచాయతీ వార్డు వారి ఓటర్ జాబితా, బ్యాలెట్ పేపర్స్, బ్యాలెట్ బాక్సులు పోలింగ్ నిర్వహణకు కావలసిన మెటీరియల్ సిద్ధం చేసుకోవడం,సంబంధిత విషయాలపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సంపూర్ణ అవగాహన చేయడం జరిగింది.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ జిల్లాలో 493 గ్రామపంచాయతీలలో 5,25,478 ఓటర్స్ ఉన్నారని, ఇందులో పురుష ఓటర్లు-2,52,797 ఓటర్లు ఉండగా, మహిళా ఓటర్లు-2,72,672 ఉన్నారని, అలాగే ట్రాన్స్ జెండర్స్-09 మంది ఉన్నారన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించిన ఓటర్ జాబితాను అనుసరించి గ్రామపంచాయతీ ఓటర్ జాబితాను సిద్ధం చేయడం జరిగిందని ఇందులో అనుబంధం 1 అనుబంధం 2 కొత్తగా అనుసంధానం చేయడం జరిగిందని ఇట్టి విషయాలను రాజకీయ పార్టీ ప్రతినిధులకు తెలియజేయడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో సి.పి.ఐ టీఎం కాలిక్, సిపిఎం నుండి నరసమ్మ, టిఆర్ఎస్ పార్టీ ఆంజనేయులు,బి ఎస్ పి సిద్ధి రాములు , బిజెపి నుంచి చల్ల నరేందర్, సి.పి ఐ నుండి విజయలక్ష్మి వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేద్దాం...



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంజనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు బచ్చన్నపేట బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గంధమల్ల నరేందర్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి బచ్చన్నపేట పట్టణ క్లస్టర్ ఇంచార్జ్ లుగా జనగామ బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కౌన్సిలర్ తాళ్ల సురేష్ రెడ్డి, నాయకులు ధర్మపురి శ్రీనివాస్,తుంగ సతీష్ కార్యకర్తలతో సన్నహాక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి కార్యకర్త, నాయకుడు పార్టీ బలోపేతానికి కృషి చేయాలి.. రానున్న ఎన్నికల్లో ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ లను నెరవేర్చకుండా ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాలలో గులాబీ జెండా ఎగురవేయాలి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా రైతుబంధు సమితి మాజీ అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్లా పూర్ణచందర్, మాజీ సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, మండల యూత్ అధ్యక్షులు వడ్డేపల్లి ఉపేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు పందిపెల్లి సిద్ధిరామిరెడ్డి, జిల్లెల్ల మహేందర్ రెడ్డి, ఈదులకంటి ప్రతాప్ రెడ్డి, మాజీ కో ఆప్షన్ షబ్బీర్ అహ్మద్,బొమ్మెనా సందీప్ గౌడ్, బోడిగం గోవర్ధన్ రెడ్డి, కైసర్, కవ్వం కరుణాకర్ రెడ్డి, కామెడీ శ్రీనివాస్ రెడ్డి, కక్కర్ల విజయ్ గౌడ్,బండ నరేష్ గౌడ్,వల్లాద్రి జితేందర్ రెడ్డి, మచ్చ సతీష్ కుమార్, లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,సుబ్బురు కిషన్, కొత్తపల్లి శ్రీనివాస్,ఉప్పాలోజు నరసింహ చారి, వడ్డేపల్లి యకం రెడ్డి,నర్సింగ శివ,కామిడి దిలీప్ రెడ్డి, తప్పట్ల వినోద్ కుమార్, కర్రె సురేష్ , గర్నపెల్లి మల్లయ్య , గంగరబోయిన ఉప్పలయ్య, కుక్కుడాల పుల్లయ్య,ఎద్దు సత్యకుమార్, ఎద్దు శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు..

# చేర్యాల మార్కెట్ కమిటీ సర్వ సభ్య సమావేశం



ప్రజా గొంతుక/చేర్యాలచేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల నాగుల శ్వేత వెంకన్న అధ్యక్షతన నిర్వహించిన సర్వ సభ్య సమావేశం లో కొనుగోలు చేస్తున్న కందుల ఎకరకు 3.30 క్వింటల్ నుంచి 6.00 క్వింటల వరకు పెంచుటకు మరియు మిగిలిన కొంత మంది రైతులవి కొనుగోలు కొరకు ఆన్లైన్లో పేర్లు ఎక్కించుట గురించి అలాగే మార్కెట్ యార్డు అభివృద్ధి కొరకు అనేక అంశాల పై చర్చించడం జరిగింది .అలాగే పలు తీర్మానాలు చేయడం జరిగింది. అనంతరం మార్కెట్ యార్డ్ లో కందులను పరిశీలించి రైతులతో మాట్లాడం జరిగింది.ఈ కార్యక్రమం లో మార్కెట్ అధికారి సెక్రెటరీ పరమేశ్వర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కామిడి జీవన్ రెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్స్ ఇర్రి రామ్ రెడ్డి, వంగా కృష్ణ రెడ్డి, బైరగోని భాను, లక్ష్మి , అండాలు, బైతి శ్రీనివాస్, సింగపాక కుమార్, పెసర్ల అంజయ్య, పాల లక్ష్మి నారాయణ, బండారి కనకయ్య, తడక లింగం, అర్జుల పోషిరెడీ పాల్గొన్నారు.





# శ్రీ భద్రావతి భావనాఋషి స్వామి వారల కళ్యాణ మహోత్సవం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని శ్రీ శివభక్త మార్కండేయ స్వామి దేవాలయంలో శ్రీ భద్రావతి భావనా ఋషి స్వామివారి కల్యాణ మహోత్సవం 39వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం నాడు అంగరంగ వైభవంగా జరిగింది. దేవాలయ అధ్యక్షులు గోశిక నరసింహ వెంకటలక్ష్మి,ప్రధాన కార్యదర్శి గోశిక భావనా ఋషి దివ్య ధర్మకర్తలుగా ఉండి జరిపించడం జరిగింది. భక్తులు వేలాదిగా తరలి వచ్చారు.కళ్యాణ కార్యక్రమం అనంతరం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగింది.అన్నప్రసాద సమర్పకులుగా గోశిక కృష్ణ పద్మ కుటుంబ సభ్యులు ఉన్నారు. అనంతరం నాట్య కళాభారతి కూచిపూడి నాట్య ఆలయం ఆధ్వర్యంలో నృత్య ప్రదర్శన చిన్నారులచే నిర్వహించడం జరిగింది. దేవాలయం మరియు భావనా ఋషి కళానికేతన్ ఆధ్వర్యంలో నృత్య ప్రదర్శన నిర్వహించారు. ఈ కళ్యాణ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ అధ్యక్షులు నరసింహ ప్రధాన కార్యదర్శి గోషిక భావనా ఋషి ఉపాధ్యక్షులు గంజి వెంకటేశం ఉపాధ్యక్షురాలు బడుగు సుజాత నరసింహ సహాయ కార్యదర్శి వనం హరికృష్ణ కోశాధికారి రాజు సంస్కృతి కార్యదర్శి గోశిక పూర్ణచందర్ కార్యవర్గ సభ్యులు రుద్ర యాదగిరి పావని రామకృష్ణ అప్పం జనార్ధన్ నోముల రఘునాథ్ ధర్మకర్తలు కందగట్ల బిక్షపతి బడుగు మాణిక్యం బడుగు లక్ష్మయ్య చీరిక నరసింహ గోశిక అంజయ్య బడుగు శ్రీరాములు గోషిక విఠలేశ్వర్ గుర్రం వెంకటేశం గోషిక స్వామి వనం ధనంజయ గుర్రం పాండురంగ మరియు బడుగు ప్రకాష్ బడుగు బాలరాజు గోశిక పురుషోత్తం గోశిక బాలరాజు గోశిక భాస్కర్ వనం భాస్కర్ గోషిక బాల నరసింహ గోశిక వినయ్ కుమార్ యశ్వంత్ గోశిక సుధాకర్ పోలోజు రాజు బడుగు కృష్ణ గుర్రం నరసింహ గోశిక అంజయ్య కందగట్ల ఆనంద్ గోషిక ధనంజయ గోశిక ప్రభాకర్ గోశిక నరసింహ శ్రీను మరియు ముఖ్య అతిథులుగా మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు మాజీ కౌన్సిలర్లు పోలోజు శ్రీధర్ బాబు బొడిగె బాలకృష్ణ తాడూరి శిరీష పరమేష్ బొబ్బిల్ల మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టీపీసీసీ కోఆర్డినేటర్

బయ్య దేవేందర్ యాదవ్ జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్, (ఫిబ్రవరి 4) సూర్యాపేట:



టిపిసిసి రాష్ట్ర కోఆర్డినేటర్ బయ్య దేవేందర్ యాదవ్ జన్మదిన వేడుకలు సూర్యాపేట జిల్లా కేంద్రంలో మిత్రుల ఆధ్వర్యంలో మంగళవారం శాలువతో సన్మానించి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ భగవంతుడు ఆయురారోగ్యాలు కల్పించాలని మరెన్నో పుట్టినరోజు వేడుకలు నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గంజికుంట్ల గోపీనాథ్,ఎల్, నాగేశ్వరరావు, రెబ్బ కృష్ణమూర్తి, శెట్టి రాజశేఖర్, వీరబోయిన మధు యాదవ్, ఉయ్యాల నరసయ్య, నాగలింగం, బోల్క మల్లేష్ యాదవ్, భద్రు నాయక్, నాగలింగం, పిల్లలమర్రి కలింగం, వెంకన్న, ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు

# రెవెన్యూ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో ట్రెసా ముందుంటుంది

' ట్రెసా' రాష్ట్ర కార్యదర్శి నాయిని జగన్మోహన్ రెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (ఫిబ్రవరి 4)




హనుమకొండ జిల్లా శాయంపేట మండలం తహసిల్దార్ కార్యాలయంలో తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ "ట్రెసా" రాష్ట్ర కార్యదర్శి ఆత్మకూర్ తహసిల్దార్ నాయిని జగన్మోహన్ రెడ్డి మరియు శాయంపేట మండల తహసిల్దార్ సత్యనారాయణ ఆధ్వర్యంలో రెవెన్యూ ఉద్యోగుల క్యాలెండర్ మరియు డైరీ ఆవిష్కరణ చేశారు అనంతరం జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ రెవెన్యూ ఉద్యోగుల సమస్యల కోసం వీఆర్ఏ నుండి డిప్యూటీ కలెక్టర్ వరకు సమస్యలు పరిష్కరించడంలో రెవెన్యూ ఉద్యోగుల అసోసియేషన్ ముందుంటుందని ఆయన తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే ప్రతి అభివృద్ధి కార్యక్రమంలో రెవెన్యూ ఉద్యోగుల కీలక భూమిక పోషిస్తారని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ జి ప్రభావతి, ఆర్ఐ రమేష్,సీనియర్ అసిస్టెంట్ రాజు,శైలజ,రికార్డు అసిస్టెంట్లు సత్యం,తులసి మోహన్,శంకర్ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నెట్ బాల్ లో ఇండియన్ ఒలంపిక్స్ కి ఎంపికైన నాగార్జునసాగర్ యువకులు

ఉమ్మడి నల్లగొండ జిల్లా జనరల్ సెక్రెటరీ ఖజె.కిరణ్ కుమార్ (ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి )షేక్ షాకీర్: నాగార్జున సాగర్ నియోజక వర్గం :ఫిబ్రవరి:04





నెట్ బాల్ 38వ నేషనల్ గేమ్స్ (ఇండియన్ ఒలంపిక్స్ )కి సంయుత్ నాయుడు, ధనుష్ వెంకట్ నాయక్ ఎంపిక అయ్యారు . వీరు రెండు వారాలుగా మహబూబ్ నగర్ లో గల ఇండోర్ స్టేడియంలో జరిగిన క్యాంపులో పాల్గొని మంచి ప్రతిభ కనబరిచి ఇండియన్ ఒలంపిక్స్ కు ఎంపిక అయ్యారు వీరు ఈ నెల 6 తారీకు నుంచి 15 తారీకు వరకు ఉత్తరాఖండ్ లో జరిగే నేషనల్ గేమ్స్ ( ఇండియన్ ఒలంపిక్స్ )కి వెళ్ళనున్నారు .అని నెట్ బాల్ ఉమ్మడి నల్లగొండ జిల్లా జనరల్ సెక్రెటరీ జే కిరణ్ కుమార్ తెలిపారు.

# నిడమనూరు మండల కేంద్రం లో లక్షల డప్పులు వేల గొంతులు మహా ప్రదర్శన వాల్ పోస్టర్ ఆవిష్కరణ

బొజ్జ చిన్న మాదిగు యం ఆర్ పి ఎస్, జనరల్ సెక్రెటరీ నల్లగొండ

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) నాగార్జున సాగర్ నియోజక వర్గం: ఫిబ్రవరి:04



యం ఆర్ పి ఎస్ మొదటి తరం, నాయకులు పోలే డేవిడ్ మాదిగ మాట్లాడుతూ,ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను తెలంగాణ రాష్టంలో అమలు చేయాలని డిమాండ్ చేస్తూ.సామాజిక ఉద్యమ నేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఫిబ్రవరి 07న ఎల్. బి స్టేడియం నుంచి పెద్ద అంబేద్కర్ విగ్రహం వరకు జరిగే లక్షల డప్పులు వేల గొంతులు మండే మాదిగల గుండె చప్పుడు మహా ప్రదర్శన వాల్ పోస్టర్ ని ఆవిష్కరణ చేయడం జరిగింది...ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రతి ఇంటి నుంచి మాదిగ బిడ్డ జబ్బకు డప్పు వేసుకొని హైదరాబాద్ చేరుకోవాలి మాదిగల శక్తిని చాటి చరిత్రను సృష్టించాలని కోరారు...ఈ కార్యక్రమంలో,,బొజ్జ చిన్న యం ఆర్ పి ఎస్ నల్గొండ జిల్లా జనరల్ సెక్రెటరీ,యం ఆర్ పి ఎస్ బొజ్జ పుల్లయ్య మాదిగ కందుల వెంకటేశ్వర్లు మాదిగ,కే వి టి మోసాల శీను జన్నపాల రమేష్ బొజ్జ శేఖర్, గన్నేపాక లక్ష్మణ్ చిత్రం మల్లయ్య వింజమూరు కరుణయ్య, ముదిగొండలో నాగయ్య, కోరెల్లి బిక్షం ఈదుల నాగయ్య మాదిగ,ఆదిమల్ల భాస్కర్ మాదిగలు తదితరులు పాల్గొన్నారు..

# కరాటేతో బాలికలలో ఆత్మస్థైర్యం పెరుగుతుంది మాజీ ఎంపీపీ శాంతి రంగ్యానాయక్

మహమ్మదాబాద్ ఫిబ్రవరి 4 ప్రజా గొంతుక న్యూస్




మహమ్మదాబాద్ బాలికలలో కరాటే నేర్చుకోవడం వల్ల ఆత్మస్థైర్యం పెరుగుతుందనిమాజీ ఎంపీపీ శాంతిరంగ్యా నాయక్ తెలిపారు. గత నెల జడ్చర్లలో జరిగిననేషనల్ లెవల్ కరాటే ఛాంపియన్ షిప్ లో 41 మంది మహమ్మదాబాద్ కస్తూర్బా పాఠశాల విద్యార్థినులు పథకాలు సాధించారు. దీంతో మంగళవారం కస్తూరిబాపాఠశాలలో విద్యార్థులనుపతకాలతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో చదువుతో పాటు విద్యార్థినీలఆత్మరక్షణకు ఆత్మవిశ్వాసనికికరాటే ఎంతో అవసరమని విద్యార్థినీల పై జరిగే దాడులనుఎదుర్కొనేందుకు వారిలో మనోధైర్యం పెంచేందుకు కరాటే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాధారెడ్డి, పవన్, రాంలాల్,మాస్టర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కొట్టుకున్న కేసులో ఒకరికి జైలు శిక్ష



ప్రజా గొంతుక ప్రతినిధి /శాయంపేట (ఫిబ్రవరి 4)

హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పెద్దకోడెపాక గ్రామానికి చెందిన మంద బాబు అనే వ్యక్తి కొట్టుకున్న కేసులో వారెంట్ కాగా కోర్టు కానిస్టేబుల్ అతనిని మంగళవారం కోర్టుకు హాజరు పరచగా మెజిస్ట్రేట్ 15 రోజులు వరకు వరకు జైలుకు పంపడం జరిగిందని ఎస్ఐ పరమేశ్వర్ తెలిపారు.



# పొత్కపల్లి శ్రీ భవానీ సమేత మహా లింగేశ్వర స్వామి (స్పటిక లింగం) ఆలయ మొదటి వార్షికోత్సవం.

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి,:

ఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలోని మహాలింగేశ్వర స్వామి (స్పటిక లింగం) ప్రథమ వార్షికోత్సవం తేదీ 5,6,7 వ తేదీల లో వరకు జరుపబడునని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈనెల 5 వ తేదీ బుధవారం రోజున సార్వజనిక కుంకుమ పూజ కార్యక్రమం,6వ తేదీ న విశిష్ట చండీ హెూమం,7వ తేదీన మహాలింగేశ్వర స్వామివారికి మరియు రాధా రుక్మిణి సమేత రాజ వేణుగోపాల స్వామికి కళ్యాణం నిర్వహించబడును. ఈ మూడు రోజులు ఆలయం వద్ద మధ్యాహ్నం మహా అన్న ప్రసాద వితరణ చేయబడును. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆ మహాదేవుని కృప కు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు..

# విద్యార్థులు ప్రజ్ఞా పాఠవాలుపెంపొందించుకోవాలి

జిల్లా సెక్టోరియల్ అధికారి కే శ్రవణ్, జిల్లా సైన్స్ అధికారి ఎల్, దేవరాజ్, మాజీ రాష్ట్ర సైన్స్ కోఆర్డినేటర్ యానాల వెంకటరెడ్డి పోరమ్ ఆఫ్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీలు ప్రజా గొంతుక న్యూస్, (ఫిబ్రవరి 4) సూర్యాపేట:



విద్యార్థులు ఆధునిక కాలంలో మారుతున్న కాలానుగుణంగా ప్రజ్ఞా పాఠవాలు పెంపొందించుకోవాలని జిల్లా సెక్టోరియల్ అధికారి కె, శ్రవణ్, జిల్లా సైన్స్ అధికారి ఎల్, దేవరాజ్, మాజీ రాష్ట్ర సైన్సు కోఆర్డినేటర్ యానాల వెంకటరెడ్డి, అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సరస్వతి విద్యా మందిర్ లో మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవం 2025 వేడుకల్లో భాగంగా ఫోరమ్ ఆఫ్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీలు ఎఫ్ పి ఎస్టీ జిల్లా అధ్యక్షులు చింత రెడ్డి రామలింగారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రథమ స్థానం ఈశ్వర్,ఇమాంపేట మోడల్ స్కూల్, ద్వితీయ స్థానం రాకేష్ మహాత్మ జ్యోతిరావు పూలే నేరెడు చర్ల, తృతీయ స్థానం రేఖ శ్రీ జడ్.పి.హెచ్.ఎస్ కోదాడ కు చెందిన గెలుపొందిన విజేతలను రాష్ట్రస్థాయి టాలెంట్ టెస్ట్ పోటీలకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా సైన్సు టాలెంట్ టెస్ట్ పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. జిల్లావ్యాప్తంగా 69 మంది విద్యార్థులు పాల్గొన్నారని, ముగ్గురికి కన్సోలేషన్ బహుమతులు అందజేసినట్లు వెల్లడించారు. విజేతలకు దశరథ పౌండేషన్ మెమోరియల్ ఆధ్వర్యంలో జ్ఞాపకాలు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఇటీవల నిర్వహించిన సైన్స్ టాలెంట్ పరీక్షల్లో పాల్గొన్న మండల స్థాయి విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ప్రస్తుతం శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న ఈ కాలంలో నూతన ధోరణులకు అనుగుణంగా విద్యాబుద్ధులు అలవర్చుకోవాలని సూచించారు. విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా సెల్ ఫోన్ కు దూరంగా ఉండి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సహకారంతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్లాస్టిక్ కు దూరంగా ఉంటూ పర్యావరణాన్ని పరి రక్షిస్తూ ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వక్తలు పిలుపునిచ్చారు. జయ స్కూల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు భోజనాలు ఏర్పాటు చేశారు. ఫోరం ఆఫ్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ జిల్లా అధ్యక్షులు సిహెచ్, రామలింగారెడ్డి, కోఆర్డినేటర్ కె, గురుమూర్తి, జాయింట్ సెక్రెటరీ జాఫర్, ట్రెజరర్ చంద్రశేఖర్, సభ్యులు వి, శ్రీనివాస్, ఏ, వెంకన్న, లింగమూర్తి, ఝాన్సీ, ఎం, జే, చంద్రశేఖర్, నరేందర్ రెడ్డి, సత్యనారాయణ, అబెల్ శశి, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు గోళ్లమూడి రమేష్ బాబు, ఉపాధ్యక్షులు మారం నారాయణరెడ్డి, ఉపాధ్యాయులు,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు

# ఎస్సి వర్గీకరణనే మా లక్ష్యం...

లక్ష డప్పులు,వేల గొంతులను విజయవంతం చేద్దాంఎమ్మార్పియస్ గ్రామ కార్యదర్శి కొడుదుటి భాను ప్రకాష్కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):



వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలో ఎమ్మార్పియస్ గ్రామ కార్యదర్శి కొడుదుటి భాను ప్రకాష్ పత్రిక ప్రకటన చేస్తూ ఈ విదంగా మాట్లాడారు. మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో లక్ష డప్పులు,వేల గొంతులు సంస్కృతిక కార్యక్రమాన్ని మాదిగ జాతి ముద్దు బిడ్డలు విజవంతం చేయాలని పిలుపునిచ్చారు. మాదిగల అభివృద్ధి కొరకు అహర్నిశలు పాటుపడి ఎస్సి వర్గీకరణనే లక్ష్యంగా అడుగులు వేస్తున్న మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో పీబ్రవరి 7న హైదరాబాద్ లాల్ బహదూర్ స్టేడియంలో నిర్వహించే లక్ష డప్పులు,వేల గొంతుల సంస్కృతిక మహా ప్రదర్శనను విజయవంతం చేద్దామని అన్నారు. ముఖ్యంగా సంస్కృతిక డప్పు ప్రదర్శన స్టేడియం నుండి నెక్లెస్ రోడ్డులో ఉన్న డా బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు లక్షలాది మాదిగ బిడ్డలు తరలిరండి. ఈ కార్యక్రమంకు మాదిగ జాతి ముద్దు బిడ్డలు ముందుండి నడిపించాలని అన్నారు. మేల్కొండి జాతి ప్రయోజనం కోసం పీబ్రవరి 7న లక్ష డప్పులతో కదిలిరండని కోరినారు.

# కనగర్తి గ్రామంలో సిసి కెమెరాలను ప్రారంభించిన...పెద్దపల్లి ఏసీపి గజ్జి కృష్ణ

## నేరాల నియంత్రణ, కేసుల ఛేదనలో సీసీ కెమెరాలు కీలక పాత్ర..

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి:










పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కనగర్తి గ్రామంలో పోలీసులు మీకోసం భాగంగా మేము సైతం కార్యక్రమంలో భాగంగా ప్రజల సహకారం తో 15 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాలను ఏసిపి గజ్జి కృష్ణ, సీఐ సుబ్బారెడ్డి,ఎస్ఐ దీకొండ రమేష్ గ్రామ ప్రజలతో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఏసీపి మాట్లాడుతూ,,కనగర్తి గ్రామంలో లో సిసి కెమెరాల ఏర్పాటుకు సహకరించిన దాతలను అభినందించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో సీసీ కెమెరాలు లేని గ్రామాల్లో, కాలనీలలో సీసీ కెమెరాల ఏర్పాటు గురించి,ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు, వ్యాపారస్తులు, సీసీ కెమెరాలు ఏర్పాటు గురించి పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. దేశంలోనే సీసీ కెమెరాల ఏర్పాటు లో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉందన్నారు. సీసీ కెమెరాల ద్వారా ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చుని, ఏ చిన్న సంఘటన జరిగినా వెంటనే తెలుసుకోవచ్చుని సీసీ కెమెరాలు రాత్రింబవళ్లు 24 గంటలు ప్రజలకు రక్షణ గా నిలుస్తాయని తెలిపినారు. సీసీ కెమెరాలు నేరా నియంత్రణలో ఎంతో ముఖ్య పాత్ర వహిస్తాయన్నారు. గతంలో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి దొంగతనాలకు నేరాలకు పాల్పడే వారిని ప్రస్తుత పరిస్థితుల్లో సీసీ కెమెరాలు ఉన్న ప్రాంతంలో నేరాలు, దొంగతనాలు చేయడానికి నేరస్తులు భయపడుతున్నారని తెలిపారు సీసీ కెమెరాల ద్వారా ఎన్నో కీలకమైన కేసులు చేదించడం జరిగిందన్నారు. ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని తెలిపారు. ఇట్టి సీసీ కెమెరాలు ప్రతి గ్రామంలో పెట్టుకునే విధంగా ప్రజలు అవగాహన తీసుకురావాలని మీడియా మిత్రులను కోరారు. కనగర్తి గ్రామంలో 15 సీసీ కెమెరాలు ఏర్పాటు కు కృషి చేసిన ఎస్ఐ దీకొండ రమేష్ ను విలేజ్ కానిస్టేబుల్ రాజు యాదవ్ ను అభినందించినారు. సిసి కెమెరాలు ఏర్పాటు కు పూర్తి సహకారం అందించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోత్కపల్లి ఏఎస్ఐ రత్నాకర్ కానిస్టేబుల్ హరీష్ ,అశోక్ ,శివశంకర్, రాజేందర్, తేజస్విని. మరియు గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల అభ్యున్నతి, అన్ని రంగాలలో దేశాభివృద్ధే కేంద్ర ప్రభుత్వ ధ్యేయం : రవికుమార్ యాదవ్

శేరిలింగంపల్లి ప్రతినిది, ఫిబ్రవరి 04 (ప్రజాగొంతుక):





భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో అన్ని వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా, ప్రజారంజక బడ్జెట్ ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వానికి ,నరేంద్ర మోదీ కి కృతజ్ఞతలు తెలియజేస్తూ శేరిలింగంపల్లి డివిజన్, మసీద్ బండ చౌరస్తాలో మోదీ చిత్ర పటానికి రాష్ట్ర నాయకులు , జిల్లా నాయకులు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలసి శేరిలింగంపల్లి ఇంఛార్జి రవికుమార్ యాదవ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి ఇంఛార్జి రవికుమార్ యాదవ్ పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత 2025-2026 మోదీ ప్రభుత్వ 12వ పూర్తిస్థాయి బడ్జెట్ అని, 2014 నుంచి ఎన్నో సంస్కరణలు, ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకున్నారని వాటి ఫలితాలు ఇవాళ స్పష్టంగా కనబడుతున్నాయన్నారు,విద్య, వైద్యం, మౌలికవసతుల రంగంలో ఫలాలు కనబడుతున్నాయన్నారు, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 95% పథకాలు తెలంగాణకు లబ్ధి చేకూరుస్తున్నాయి, రాష్ట్రం అభివృద్ధికి కేటాయింపులు పెంచడం గర్వించదగ్గ విషయమన్నారు, ముఖ్యంగా పేద మధ్య తరగతి వారి కోసం రూ. 12 లక్షల వరకు ఆదాయపన్ను మినహాయింపు, పీఎం ఆరోగ్య యోజన కింద గిగ్ వర్కర్ల కోసం హెల్త్ కార్డులు. దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో డే కేర్ క్యాన్సర్ సెంటర్లు,వృద్ధి కేంద్రాలుగా పట్టణాల అభివృద్ధికి రూ. లక్ష కోట్లతో ప్రత్యేక మిషన్ కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా తెలంగాణకు లబ్ధి చేకూరుతుందని తెలుపుతూ. అంతేకాకుండా మోడీ ప్రత్యేక దృష్టి పెట్టి రాష్ట్రాల ప్రయోజనాలకు పెద్దపీట వేస్తూ,రాష్ట్రాల వాటా పన్నుల మొత్తాన్ని రూ.27 వేల కోట్ల నుండి రూ.30 వేల కోట్లకు పెంపుకు కృషి చేశారు, హైదరాబాద్కు ప్రత్యేక నిధులు అందిస్తూ అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద రూ.10వేల కోట్లు అమృత్ పథకానికి రూ.10 వేల కోట్లు,125 కోట్లు అర్బన్ లోకల్ బాడీస్ అందించింది అన్నారు , ఆయుష్మాన్ భారత్ నిధుల పెంపు70ఏళ్లు పైబడిన వారికి ఆర్థిక స్తోమత సంబంధం లేకుండా వైద్యం అందించడంలోనూ ప్రత్యేక దృష్టి సాధించడమే కాకుండా మహిళా సాధికారతకు ప్రత్యేక నిధులు,రహదారులు ,రైల్వే మార్గాల కొరకు ప్రత్యేక నిధులు భద్రాచలం,మేడారం సమ్మక్క సారక్క ఆలయాలకు ప్రత్యేక నిధులు కేటాయింపు బోనాలు,బతుకమ్మ పండుగలకు,కేంద్ర ప్రభుత్వ నిధులు ఇలా మోదీ పాలనలో దేశ అభివృద్ధికి బలమైన పునాది అని అన్నారు, ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాగుల గౌడ్, ఎల్లేష్, ఆంజనేయులు సాగర్, కిషోర్, ఆకుల లక్ష్మణ్ , మాణిక్ రావు ,రమణయ్య ,సత్యనారాయణ, శ్రీశైలం కురుమ ,వెంకటస్వామి రెడ్డి,రమేష్ ,శ్రీనివాస్ యాదవ్, రవి నాయక్ ,రాజు ,గణేష్ ముదిరాజ్, శివారెడ్డి, బాబు ముదిరాజ్, ప్రేమ్, శ్రీనివాస్ యాదవ్, కుమార్ యాదవ్, రాయల్, మొదలగు వారు పాల్గొన్నారు.

# " భేటీ బచావో-బేటి పడావో" అవగాహన ర్యాలీ

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (ఫిబ్రవరి 4)






హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా డే కార్యక్రమంలో భాగంగా 'భేటీ బచావో -బేటి పడావో ' ఆడపిల్లల రక్షించండి ఆడపిల్లలకు చదువు నేర్పించండి అనే కార్యక్రమం పై ఒక ర్యాలీ నిర్వహించడం జరిగినది డాక్టర్ సాయి కృష్ణ తెలిపారు ఈ సందర్భంగా డాక్టర్ సాయికృష్ణ మాట్లాడుతూ కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించి కుష్టు నిర్మూణాల కోసం అందరితో ప్రతిజ్ఞ చేయించడం జరిగినది ఫిబ్రవరి 10 మరియు 17 న జరిగే నులి పురుగుల నివారణ దినం గురించి అందరికీ అవగాహన నిర్వహించడం జరిగిందని డాక్టర్ సాయికృష్ణ తెలిపారు ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది మరియు అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.